

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.


సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 190 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 18 నవంబర్ 2025 | వెల : 4/-



# నెలాఖరులోగా నోటిఫికేషన్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం తర్వాత కాంగ్రెస్‌కు ఆత్మవిశ్వాసం పెరిగిపోయింది

ఈ ఊపులోనే స్థానిక సంస్థలకు వెళ్తే బాగుంటుంది అనేది ప్రభుత్వం భావిస్తోంది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు

దీంతో, బీసీ రిజర్వేషన్లపై అధికారులు 50 శాతం పరిమితిలోనే ఉండేలా కొత్త నివేదికను రూపొందించారు.

ఈ నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని, రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చింది

ఈ గెలుపును పునాదిగా చేసుకుని.. ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపుతో కాంగ్రెస్ ప్రభుత్వం జోష్‌లో ఉంది. ఈ ఉత్సాహంతో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోంది. అయితే.. బీసీ రిజర్వేషన్ల అంశం ప్రధాన సవాలుగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. దీంతో, బీసీ రిజర్వేషన్లపై అధికారులు 50 శాతం పరిమితిలోనే ఉండేలా కొత్త నివేదికను రూపొందించారు. ఈ నిర్ణయంపై బీసీల నుంచి వ్యతిరేకత రాకుండా నాయకులకు వివరించాలని సీఎం మంత్రులకు సూచించారు. ఈ నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని, రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ గెలుపును పునాదిగా చేసుకుని.. ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా.. గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది. దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ (వెనుకబడిన తరగతుల) రిజర్వేషన్ల అంశం ప్రభుత్వం ముందు ఉన్న అతిపెద్ద సవాలుగా మారింది. గతంలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టపరమైన (లీగల్) సమస్యలు, అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో.. అధికారులు మరో నివేదికను సిద్ధం చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదు. ఈ న్యాయపరమైన పరిమితిని దృష్టిలో ఉంచుకుని.. మొత్తం 50 శాతం పరిమితిలోనే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించేలా అధికారులు మార్గాలను అన్వేషించారు. దీనికి సంబంధించి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.బీసీ రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి కేటాయించడం వల్ల, కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ముఖ్యమంత్రి మంత్రులకు కీలక సూచనలు ఇచ్చినట్లు సమాచారం. బీసీల నాయకులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడి.. న్యాయపరమైన చిక్కుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, ఇది కేవలం తాత్కాలికమేనని వివరించాలని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. బీసీ సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని, భవిష్యత్తులో వారికి మరింత న్యాయం చేసే ప్రణాళికలను వివరించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది.ప్రస్తుత పరిణామాలు గమనిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెలాఖరులోగా లేదా తదుపరి నెల మొదటి వారంలోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. - మిగతా3లో



## ఢిల్లీలో అలా చేయడం కుదరదు

- కాలుష్య నియంత్రణకోసం నిర్మాణం రంగాన్ని పూర్తిగా నిలిపివేయడం సరైన చర్యకాదు
- ఢిల్లీతో పాటు ఆ నగర పరిసర ప్రాంతాలలో నిర్మాణాలు, ఇతర కట్టడాలపై విధించిన నిషేదాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది
- పర్యావరణ పరిరక్షణ అనేది అభివృద్ధిని అడ్డుకోకుండా ఉండాలి
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్



## భారీ విధ్వంసానికి కుట్ర!

- ఢిల్లీ కారు బాంబు కేసు దర్యాప్తులో కీలక విషయాలు..!
- కశ్మీరీ ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ సహ కుట్రదారుడు అమీర్ రషీద్ అలీ కీలక విషయాలు వెల్లడి
- ఆత్మాహుతి బాంబర్ కోసం అన్వేషణ జైష్ ఏ మహ్మద్‌తో ముడిపడి ఉన్న అంతర్రాష్ట్ర ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తులో ప్రమాదకరమైన కొత్త కోణం వెలుగులోకి వచ్చినట్లయ్యింది.

### సౌదీ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు

## రూ. 5 లక్షల పరిహారం

సౌదీకి అజారుద్దీన్ బృందం

మక్కా నుంచి మదీనాకు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదంలో 45 మంది మృతి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రివర్గం

అంత్యక్రియల కోసం ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీకి పంపించాలని నిర్ణయం



హైదరాబాద్

సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మంత్రివర్గం తీర్మానించింది. మక్కా నుంచి మదీనాకు యాత్రికులను తీసుకువెళుతున్న బస్సుకు ప్రమాదం జరిగిన దుర్ఘటనలో 45 మంది మృతి చెందిన విషయం విదితమే. - మిగతా3లో

### డిసెంబర్ 1వ తేదీ నుంచి

# ప్రజాపాలన వారోత్సవాలు



- స్థానిక సంస్థల ఎన్నికలపై బిగ్ అప్‌డేట్..
- స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు
- వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకూ తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని తీర్మానించిన కేబినెట్.. ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై డిస్కషన్ నడిచినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేయొద్దని.. వీలైనంత తర్వగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించింది మంత్రివర్గం. ప్రజాపాలన వారోత్సవాలు - మిగతా3లో

## ఆ ఆపరేషన్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమే

- పాక్‌కు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఆర్మీ చీఫ్
- దాయాది ఏదైనా దుశ్చర్యలకు పాల్పడితే గట్టి గుణపాఠం చెప్పేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉంది
- ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమే
- పాక్ అవకాశం ఇస్తే.. పొరుగుదేశంతో బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో దాయాదికి మేము నేర్పిస్తాము'



# ఇండియా కూటమి సారథిగా అఖిలేష్ యాదవ్!?

ప్రతిపక్ష ఇండియా కూటమికి వరుస ఎన్నికల్లో ఓటములతో ఎదురు దెబ్బలు తప్పడం లేదు. ఈ తరుణంలో నాయకత్వ మార్పు అంశం మరోసారి చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాల్సిందేననే ప్రత్యక్షంగా.. పరోక్షంగా పలువురు అంటున్నారు. ఎస్పీ అధినేత, ఎంపీ అఖిలేష్ యాదవ్ ఇండియా కూటమి సారథ్య బాధ్యతలు చేపట్టాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. 2023 జులై 17వ తేదీన బెంగళూరులో జరిగిన సమావేశంలో 26 పార్టీలు ఇండియ కూటమి ఏర్పాటు ప్రకటన చేశాయి. అప్పటి నుంచి కాంగ్రెస్ సారథ్యంలోనే ఈ కూటమి ముందుకు నడుస్తోంది. అయితే.. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలవడంతో.. నాయకత్వ మార్పు గురించి చర్చలు మొదలయ్యాయి. సమాజ్‌వాది పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే తాజాగా.. ఆ పార్టీ అధినేత, కన్నౌజ్ ఎంపీ అయిన అఖిలేశ్ యాదవ్ ప్రతిపక్ష కూటమిని నడిపించాలని కోరారు. అంతేకాదు దేశ రాజకీయాల్లో అత్యంత రాజకీయ ప్రాధాన్యం కలిగిన సమాజ్‌వాదికి.. యూపీలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే సామర్థ్యం ఉందని కూడా వ్యాఖ్యానించారు.

గత సంవత్సరం జరిగిన లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో 37 స్థానాలు గెలుచుకున్న సమాజ్‌వాది పార్టీ.. లోక్‌సభలో కాంగ్రెస్ తర్వాత రెండవ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉంది. బిహార్ ఫలితంపై లక్నో సెంట్రల్ ఎమ్మెల్యే రవీదాస్ మాట్లాడుతూ.. ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగి ఉంటే ఇండియా కూటమే ప్రభుత్వం ఏర్పాటు చేసేదన్నారు. "ఈవీఎంల పని తీరును మా అధినేత అఖిలేష్ యాదవ్ మొదటి నుంచి ప్రశ్నిస్తూనే ఉన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరగాలని.. ఆ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతున్నారు కూడా. ఇందుకోసమైనా ఇండియా కూటమికి సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ నాయకత్వం వహించాలి. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ స్వయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే సామర్థ్యం కలిగి ఉందనే విషయం



గుర్తించాలి" అని అన్నారు.

గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికల్లో 99 స్థానాలు గెలుచుకున్న ప్రధాన ప్రతిపక్షం.. ఆ తర్వాత జరిగిన వరుస రాష్ట్ర ఎన్నికల్లో ఘోరమైన ఫలితాల్ని ఇస్తోంది. గత ఏడాది కాలంలో.. ఎనిమిది అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా ఆరింటిలోబీజేపీ, దాని మిత్రపక్షాలు విజయం సాధించాయి, అందులో హర్యానా, మహారాష్ట్ర వంటి కీలక రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఇండియా కూటమిలో నాయకత్వ చర్చ కొత్తదేం కాదు. ఎన్నికల్లో ఫ్లాఫ్ షో ప్రదర్శించినప్పుడల్లా ఇది చర్చకు వస్తూనే ఉంది. గతంలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి ఆ పగ్గాలు అప్పగించాలనే డిమాండ్ బలంగా వినిపించింది. ఇండియా కూటమికి స్పష్టమైన నాయకత్వం లేదు. కాంగ్రెస్ ఆ బాధ్యతల్లో విఫలమవుతూ వస్తోంది. కాబట్టి.. స్పష్టమైన ఎన్నిక జరగాలి అని టీఎంసీ నేత కల్యాణ్ బెనర్జీ గతంలో అన్నారు. కాంగ్రెస్‌పై తాము విశ్వాసం ఉంచామని.. కానీ ఈ విషయంలో ఆ పార్టీ ఘోరంగా విఫలమవుతోందంటూ మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల ఫలితాలపై ఆయన పై వ్యాఖ్య చేశారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే..

ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కూడా ఇండియా కూటమి నాయకత్వం మార్పు అవసరమని గతంలో సూచించారు. మమతా బెనర్జీకి ఆ బాధ్యతలు అప్పగించాలని కోరారు. ప్రతిపక్ష హోదాలో కాంగ్రెస్సే ఉంటుంది. అందులో ఎలాంటి తేడా ఉండబోదు కదా. అలాంటప్పుడు ఆమెకు(మమతా బెనర్జీని ఉద్దేశించి) ఇండియా కూటమికి నాయకత్వం వహించే అవకాశం ఇవ్వాలి అని లాలూ అప్పట్లో అన్నారు.

# భారీ విధ్వంసానికి కుట్ర!

ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడుపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. కశ్మీరీ ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ సహ కుట్రదారుడు అమీర్ రషీద్ అలీ కీలక విషయాలు వెల్లడించాడు. అంతేకాకుండా డాక్టర్ ఆదిల్ రాథర్, డాక్టర్ ముజఫర్ గనైతో సహా ఇతర నిందితుల విచారణ ఆధారంగా శ్రీనగర్ పోలీసులు పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ డానిష్‌ను అరెస్ట్ చేశారు. డాక్టర్ ఉమర్ పేలుడు పదార్థాలు ఉన్న వాహనాన్ని ఢిల్లీలోని రద్దీగా ఉండే ప్రదేశంలో, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో వదిలిపెట్టి వెళ్లాలని కుట్ర పన్నినట్లుగా అధికారులు తెలిపారు. ఆత్మాహుతి బాంబర్ కోసం అన్వేషన జైష్ ఏ మహ్మద్‌తో ముడిపడి ఉన్న అంతర్రాష్ట్ర ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తులో ప్రమాదకరమైన కొత్త కోణం వెలుగులోకి వచ్చినట్లయ్యింది.

డానిష్ విచారణ ఆధారంగా 2021లో టర్కీకి వెళ్లిన డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ ఘనీ వైట్‌కాలర్ టెర్రరిస్ట్ మాడ్యూల్ సభ్యుడు డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ ఘనీతో కలిసి డాక్టర్ ఉమర్ తీవ్రవాదం వైపు వెళ్లాడని.. అక్కడ జైష్ ఏ మహ్మద్ భూగర్భ గ్రౌండ్ కార్యకర్తను కలిశాడు. ఈ అనుమానితుల ప్రొఫైల్ 20 సంవత్సరాల కిందట నియమించబడిన ఉగ్రవాదుల ప్రొఫైల్ నుంచి భిన్నంగా ఉంటుంది. 2000 సంవత్సరాల ప్రారంభం నుంచి 2020 వరకు ఉగ్రవాద సంస్థలు ఇప్పటికే ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్న యువతపై దృష్టి సారించాయి. జైళ్లలో పెద్ద సంఖ్యలో యువత పెద్ద సంఖ్యలో యువత తీవ్రవాదానికి గురయ్యారు. ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు దాడిలో డాక్టర్ ఒమర్ నబీ 30 నుంచి 40 కిలోగ్రాముల పేలుడు పదార్థాలను ఉపయోగించారు. ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో పేలుడులో అమ్మోనియం నైట్రేట్ ఉపయోగించినట్లు నిర్ధారించారు. పేలుడును మరింత శక్తివంతం చేయడానికి అమ్మోనియం నైట్రేట్‌తో పాటు ఇతర పేలుడు పదార్థాలను ఉపయోగించారని అనుమానిస్తున్నారు. అమ్మోనియం నైట్రేట్‌తో ఏ రసాయనాలను ఉపయోగించారో తెలుసుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోంది. కారు వెనుక భాగంలో పేలుడు పదార్థాలు నిల్వ చేసినట్లు అనుమానిస్తున్నారు. డాక్టర్ ఒమర్ నబీ కారు హుడ్‌కు డిటోనేటర్‌ను అమర్చి, కారు వెనుక భాగంలో నిల్వ చేసిన పేలుడు పదార్థాలను పేల్చడానికి దాన్ని ఉపయోగించారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.



రెండు రోజుల కిందట పార్కింగ్ స్థలంలో 3.29 గంటల పాటు ఉమర్ బస చేసిన సమయంలో పేలుడు పదార్థాలను తయారు చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఒంటరిగా పేలుడు పదార్థాలను తయారు చేశాడా? మరెవరైనా సహాయం అందించారా? అన్న విషయం తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందు కోసం దర్యాప్తు సంస్థలు మొత్తం ప్రాంతం నుంచి డంప్ డేటాను సేకరించాయి. దర్యాప్తు సంస్థలు సంఘటన స్థలం నుంచి 40కిపైగా నమూనాలను సేకరించాయి. డిటోనేటర్ హుడ్ కింద ఉన్న బ్యాటరీకి అనుసంధానించినట్లుగా అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలం నుంచి పలు సన్నని వైర్లను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్‌సీఆర్, హర్యానాలోని దాదాపు 5వేల సీసీటీవీ కెమెరాల సహాయంతో దర్యాప్తులు పేలుడు తర్వాత దాదాపు 500 నుంచి 600 మీటర్ల వ్యాసార్థంలో ఐ-20 కారు ముక్కలను స్వాధీనం చేసుకున్నాయి. ఏ రకమైన పేలుడు పదార్థం కారును చిన్న ముక్కలుగా విరిచిందో తెలుసుకోవడానికి వారి ఫోరెన్సిక్ దర్యాప్తు జరుగుతోంది. ఢిల్లీ, హర్యానా, జమ్మూ కశ్మీర్, యూపీలోని వివిధ ప్రాంతాలలో దర్యాప్తు బృందాలు నిరంతరం దాడులు జరుపుతున్నాయి. ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడులో మరణించిన ఆటో డ్రైవర్ బిలాల్ అహ్మద్ పోస్టుమార్టం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. జమ్మూ కశ్మీర్‌లోని గందర్బాల్‌లో నివసించే బిలాల్ కుటుంబం ఎస్ఎస్‌పీ ద్వారా ఢిల్లీ పోలసులను సంప్రదించి.. ఆదివారం ఢిల్లీకి వస్తామని చెప్పింది. అయితే, సమాచారం ఇచ్చినా కుటుంబం ఇంకా ఢిల్లీకి రాలేదని పోలీసులు వర్గాలు చెబుతున్నాయి. దాంతో బిలాల్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించలేదని తెలిపాయి. ఈ-రిక్షా డ్రైవర్ అయిన బిలాల్ వస్తువులను వదిలి ఎర్రకోటకు తిరిగి వస్తుండగా పేలుడులో గాయపడ్డాడు. చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. అదే సమయంలో ఆత్మాహుతి బాంబర్ దాడి చేసిన డాక్టర్ ఒమర్ నబీ మృతదేహంలోని పలు ముక్కలు మార్చురీకి తరలించారు. మృతదేహాన్ని డీఎన్ఏ ద్వారా గుర్తించారు. కానీ ఇంకా ఎవరూ ఇంకా మృతదేహాన్ని తీసుకువెళ్లేందుకు ముందుకు రాలేదు. అయితే, భద్రతా బలగాలు అతని కుటుంబాన్ని ప్రశ్నిస్తున్నాయి. సంఘటన జరిగిన ప్రదేశం నుంచి 150 మీటర్ల దూరంలో ఉన్న గౌరీ శంకర్ ఆలయం సమీపంలోని టాయిలెట్ పైకప్పుపై మనిషి చెయ్యి దొరికింది. ఇది బాంబర్ ఉమర్‌దిగా భావిస్తున్నారు. ఆ చేయిని కూడా కూడా శరీర భాగాలతో పాటు మార్చురీలో ఉంచారు.


# శబరిమలలో భారీ వర్షాలు.. అయ్యప్ప భక్తులకు అలర్ట్!

**తిరువనంతపురం:** శబరిమలలో ఇవాళ, రేపు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కొట్టాయం, ఇడుక్కి, అలప్పుజా, పతనం తిట్ట, కొల్లాం, తిరువనంతపురం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ శబరిమల యాత్ర ప్రాంతంతో సహా మొత్తం ఆరు ఇతర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావమే ఈ భారీ వర్షాలకి కారణం అని వాతావరణ శాఖ తెలిపింది. అందువల్ల ఈ రోజు, రేపు శబరిమల సన్నిధానం, పంప, నీలక్కల్ తదితర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఆయా ప్రాంతల్లో తప్పనిసరిగా..

సన్నిధానం, పంబా, నీలక్కల్‌లలో ఇవాళ, రేపు 7 సెం.మీ నుంచి 11 సెం.మీ వరకు వర్షం పడే అవకాశం ఉంది

అలర్ట్ జారీ చేయబడిన జిల్లాల్లో 24 గంటల్లో 64.5 మిమీ నుంచి 115.5 మిమీ వరకు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.



అయ్యప్ప భక్తులకు భద్రతా సూచనలు

భారీ వర్ష హెచ్చరిక నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ యాత్రికులకు ప్రత్యేక హెచ్చరిక సూచనలు జారీ చేసింది. కొండచరియలు విరిగిపడటం, బురదజల్లులు, పర్వత వరదలకు గురయ్యే ప్రాంతాలలో నివసించేవారు, అలాగే నదుల వెంబడి, ఆనకట్టల దిగువన నివసించేవారు అధికారుల సూచనల మేరకు వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని విపత్తు నిర్వహణ అథారిటీ సూచించింది.

**ప్రయాణ ప్యాకేజీలు టూర్లు**

విపత్తు సంభవించే ప్రాంతాల్లో నివసించేవారు పగటిపూట సమీపంలోని సహాయ శిబిరాలకు తరలి వెళ్లాలి. వాటి సమాచారం కోసం ప్రజలు స్థానిక స్వపరిపాలన, రెవెన్యూ అధికారులను సంప్రదించవచ్చు.

బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున, భద్రత లేని ఇళ్లు లేదా బలహీనమైన పైకప్పులు ఉన్న ఇళ్లలో నివసించేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.

వర్షపు రోజుల్లో అనవసరమైన ప్రయాణాలు, పర్వతారోహణను నివారించాలి.

శబరిమల దర్శనానికి వచ్చే భక్తులు వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. అలాగే భద్రతాధికారుల సూచనల మేరకు ప్రయాణాన్ని కొనసాగించాల్సి ఉందన స్పష్టం చేసింది కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ.

## ఢిల్లీలో అలా చేయడం కుదరదు



ఢిల్లీ గాలి నాణ్యత కోసం కేంద్రం తీసుకున్న చర్యలను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కాలుష్య నియంత్రణకోసం నిర్మాణం రంగాన్ని పూర్తిగా నిలిపివేయడం సరైన చర్యకాదని తెలిపింది. ఢిల్లీతో పాటు ఆ నగర పరిసర ప్రాంతాలలో నిర్మాణాలు, ఇతర కట్టడాలపై విధించిన నిషేదాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది తాము పర్యావరణ నిపుణులు కామని, అయితే పర్యావరణ పరిరక్షణ అనేది అభివృద్ధిని అడ్డుకోకుండా ఉండాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. గాలి కాలుష్యాన్ని అడ్డుకోవడానికి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. నిర్మాణ రంగంపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని దానిని పూర్తిగా నియంత్రిస్తే అది వారి కుటుంబాలపై ప్రభావం చూపిస్తుందని అది తీవ్రమైన సామాజిక ఆర్థిక పరిస్థితికి దారితీస్తుందని తెలిపారు. పర్యావరణ రక్షించడానికి నవంబర్ 19లోగా ఒక ప్రణాళికతో ముందుకు రావాలని జస్టిస్ బీఆర్ గవాయ్ కేంద్రానికి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత కేంద్రానిదేనని స్థానిక ప్రభుత్వానిది కాదని తెలిపారు. అదే విధంగా కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, గాలి నిర్వహణ కమిషన్ ఢిల్లీలోని ప్రస్తుత వాయు కాలుష్య పరిస్థితులను వివరించాలని ఆదేశించారు. దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత పూర్తిగా క్షీణించడంతో ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాలలో నిర్మాణాలు చేపట్టడం, కూల్చివేయడాన్ని నిషేదిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కోర్టు దానిని తిరస్కరించింది.

## ఆ ఆపరేషన్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమే



దాయాది పాకిస్థాన్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ ఏడాది మేలో నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమేనని అన్నారు. దాయాది ఏదైనా దుశ్చర్యలకు పాల్పడితే గట్టి గుణపాఠం చెప్పేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఉపేంద్ర ద్వివేది ఈ సందర్భంగా మాట్లాడారు. 'ఆపరేషన్ సిందూర్ 88 గంటల్లో ముగిసిన ట్రైలర్ మాత్రమే. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులకైనా మేం సిద్ధంగా ఉన్నాం. పాక్ అవకాశం ఇస్తే.. పొరుగుదేశంతో బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో దాయాదికి మేము నేర్పిస్తాము' అని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల శ్రేయస్సు, పురోగతిపై దృష్టి పెడుతుందని జనరల్ ద్వివేది తెలిపారు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే.. దీటుగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చే దేశాలతో చర్చలు ఉండవని తేల్చి చెప్పారు. ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తూ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని దాయాది పాక్‌కు జనరల్ ఉపేంద్ర ద్వివేది గట్టిగా హెచ్చరించారు.

## బిహార్‌లో విజయంతో

## ఆ రాష్ట్రంలో క్యాబినెట్‌పై బీజేపీ ఫోకస్.!

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బిహార్‌లో విజయం సాధించాక.. మధ్యప్రదేశ్‌లో రాజకీయం వేడెక్కుతోంది. డాక్టర్ మోహన్ యాదవ్ ప్రభుత్వంలో త్వరలోనే అక్కడ ప్రధాన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ దిశగా బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. గతంలో మంత్రి పదవులు నిర్వహించిన ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు క్యాబినెట్‌లో మరలా స్థానం కల్పించాలనే ప్రచారం జోరందుకుంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మోహన్ యాదవ్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి కానున్న తరుణంలో మంత్రిమండలిలో కొత్త ముఖాలకు చోటు కల్పించే దిశగా ప్రభుత్వం దృష్టి సారిస్తున్నట్టు తెలుస్తోంది. మధ్యప్రదేశ్‌లో 31 మంది సభ్యుల మంత్రివర్గంలో ప్రస్తుతం 4 పదవులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఈ ఊహాగానాలకు ఆజ్యం పోసినట్లైంది. ఆ తర్వాత జరిగే మంత్రివర్గ విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ ద్వారా ప్రాంతీయ సమతుల్యతను పరిష్కరించడంతో పాటు 2028 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రభుత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముందడుగు పడే అవకాశముంది. కేవలం మంత్రులకే కాకుండా.. ఎమ్మెల్యేలనూ తమ నియోజకవర్గాలకు సంబంధించిన నాలుగేళ్ల అభివృద్ధికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని ప్రభుత్వం కోరింది. ఎమ్మెల్యేల నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యలను పరిష్కరించడంలో వారి భాగస్వామ్యం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోనున్నారు. సదరు నివేదికలను ముఖ్యమంత్రికి సమర్పించనున్నారు. ఈ సమీక్షంతా అక్కడి క్యాబినెట్ సర్దుబాటుకోసమేనన్న సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఓ మీడియా సంస్థ సీఎంను ప్రశ్నించగా.. 'మాది అఖిల భారత పార్టీ. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా నాయకత్వంలో మేం పనిచేస్తున్నాం. రాష్ట్రంలో రెండేళ్ల పాలన తర్వాత సమీక్ష సహజం. పార్టీ ఏది నిర్ణయించినా.. మేం దానికి కట్టుబడి ఉంటాం. ఇలాంటి అవకాశాలు జీవితంలో చాలా అరుదుగా వస్తుంటాయి. ఎలాంటి బాధ్యతలు అప్పగించినా మనం వాటిని సక్రమంగా నిర్వర్తించాలి.' అని సమాధానిచ్చారు. సీఎం ఈ రకంగా స్పందించడంతో.. భోపాల్‌లో రాజకీయం మరింత వేడెక్కింది. అయితే.. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోనూ 'గుజరాత్ ఫార్ములా'ను అమలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇదే నిజమైతే అనేక మంది సీనియర్ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు లభిస్తుంది. ఇప్పటికే ఉన్న కొందరు మంత్రుల శాఖలూ మారవచ్చు. అంతేకాకుండా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడి నియామకం కూడా ఇందులో కీలక భూమిక పోషించనుంది. ఏది ఏమైనా ఇలాంటి వాటన్నిటికీ స్పష్టమైన సమాధానం వచ్చాకే మోహన్ యాదవ్ హయాంలో మంత్రివర్గ తుది ముఖచిత్రం బయటపడనుంది. ప్రస్తుత మంత్రివర్గం ఏర్పడిన సమయంలో నాడు బీజేపీ.. లోక్‌సభ ఎన్నికలపై ప్రాథమికంగా దృష్టి సారించింది. సీఎంతో సహా 12 మంది మంత్రులు ఓబీసీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. డిప్యూటీ సీఎం రాజేంద్ర శుక్లాతో పాటు 9 మంది మంత్రులు అగ్రవర్ణ కులాలకు చెందినవారు. మరో ఐదుగురు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారున్నారు. దీంతో ఇది ఉద్దేశ పూర్వకంగా కుల ప్రాతిపదికన మంత్రివర్గంలో చోటుకల్పించారనే చర్చలకు దారితీసింది. బిహార్‌లో ఎన్నికలు ముగియడంతో మధ్యప్రదేశ్‌లో 2028లో జరగబోయే ఎన్నికలు కీలక కానున్న తరుణంలో ఈ కుల సమీకరణలు సర్దుబాటయ్యే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

# నవీన్ యాదవ్‌కు కీలక పదవి



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచిన నవీన్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి కీలక పదవి కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వ విప్ పదవి ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. సామాజిక, ప్రాంతీయ సమీకరణాలతో పాటు, యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలనేది కాంగ్రెస్ వ్యూహం. ఈ పదవితో నవీన్ యాదవ్ పలుకుబడి పెరిగి, గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలోపేతం అవుతుందని అంచనా. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలకమైన పదవిని కట్టబెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆయనకు ప్రభుత్వ విప్ పదవిని ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రభుత్వ విప్ పదవి రాష్ట్ర మంత్రి హోదాకు సమానమైన గౌరవాన్ని, అధికారాలను కలిగి ఉంటుంది. ప్రభుత్వ విప్ పదవికి నవీన్ యాదవ్‌ను ఎంపిక చేయడానికి ప్రధానంగా సామాజిక, ప్రాంతీయ సమీకరణాలే కారణమని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. తెలంగాణ ప్రభుత్వంలో ప్రస్తుతం ముగ్గురు విప్‌లు ఉన్నారు. మరో నలుగురిని నియమించుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంది. ఈ ఖాళీలలో ఒకదాన్ని నవీన్ యాదవ్‌కు కేటాయించడం ద్వారా పలు రాజకీయ లక్ష్యాలను చేరుకోవాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో హైదరాబాద్ జిల్లా నుంచి అజారుద్దీన్‌ను మంత్రిగా కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఒకే జిల్లా నుంచి మరో మంత్రి పదవి ఇవ్వడం సాధ్యం కాదని నిర్ణయానికి వచ్చిన కాంగ్రెస్ అధిష్టానం.. విప్ పదవి ద్వారా మంత్రి స్థాయి హోదాను అందించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. నవీన్ యాదవ్ బలమైన బీసీ సామాజికవర్గానికి చెందినవారు కావడం ముఖ్యమైన అంశం. బీసీలకు పాలనలో తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని సందేశం ఇవ్వడానికి ముఖ్యమంత్రి ఈ నిర్ణయానికి మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో యాదవ సామాజిక వర్గం పెద్ద సంఖ్యలో ఉండటం కూడా మరో కారణంగా తెలుస్తోంది. ఇంతకాలం గ్రేటర్ పరిధి నుంచి ఆ సామాజిక వర్గానికి చెందిన బలమైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో లేరు. ఇప్పుడు నవీన్ యాదవ్ విజయం సాధించి, ఎమ్మెల్యేగా ఎన్నికవడం ద్వారా ఆయనకు విప్ పదవి ఇవ్వడం వల్ల యాదవ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీలో అత్యధిక ప్రాధాన్యం దక్కినట్లు అవుతుంది. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు, భవిష్యత్తు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లోని యాదవ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోవడానికి ఈ నిర్ణయం వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని అధిష్టానం అంచనా వేస్తోంది. ప్రభుత్వ విప్ హోదా కేవలం శాసనసభ వ్యవహారాలకే పరిమితం కాదు. ఈ హోదాతో నవీన్ యాదవ్‌కు నగరంలోని ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు, అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో నేరుగా సమావేశాలు నిర్వహించేందుకు, ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది.

అంతేకాకుండా, విప్ హోదాకు ఉండే అధికారం, అధికారిక వాహనం, కార్యాలయం, ఇతర ప్రోటోకాల్ సౌకర్యాలు నగరంలో ఆయన పలుకుబడిని పెంచుతాయి. ఈ పదవి ద్వారా నగరంలో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు, యాదవ సామాజిక వర్గంతో కాంగ్రెస్ బంధాన్ని పటిష్టం చేసేందుకు వీలుంటుందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి నిర్ణయంపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

**ఓటమి నుంచి పాఠాలు**

4 సార్లు ఓడిపోయినా.. పోరాటం ఆపలేదు. మళ్లీ బరిలో నిలిచాడు. కసిగా పోరాడి, గెలిచాడు. ఆయనే నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఆయన కాంగ్రెస్ పార్టీ టికెట్ సాధించడం నుంచి.. 25 వేల మెజార్టీతో గెలిచే వరకూ ప్రతిదీ పోరాటమే. 16 ఏళ్ల రాజకీయ జీవితంలో 4 వరుస ఓటములు ఎదర్కొన్నారు నవీన్ యాదవ్. అయినా.. రాజకీయాలను విడిచిపెట్టలేదు. ఓటములనే ఒక్కొక్క మెట్టుగా చేసుకొని చివరికి అనుకున్నది సాధించారు. తెలంగాణ అసెంబ్లీలో గర్వంగా అడుగుపెట్టనున్నారు. వల్లాల నవీన్ యాదవ్ 1983 నవంబర్ 17న చిన్న శ్రీశైలం యాదవ్, భారతి దంపతులకు జన్మించారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో పెరిగారు. ఆర్కిటెక్చర్ విభాగంలో బీ.ఆర్క్. పూర్తి చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ జీవితంలో పైకెదిగారు. నవీన్ యాదవ్‌కు భార్య వర్ష, కుమారుడు అన్ష్ యాదవ్ ఉన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఎదుగుతూనే.. రాజకీయాల్లో ప్రవేశించారు నవీన్ యాదవ్. చిన్న వయస్సులోనే రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఇదే సమయంలో 'నవ యువ' ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి ప్రజా సేవ చేస్తూ.. గుర్తింపు పొందారు. తనకు అండగా నిలిచిన వారి కోసం ఎంత దూరమైనా వెళ్తారనే పేరు సంపాదించారు. అదే ఈరోజు ఆయన గెలుపుకు కారణమైంది. దీనికి తోడు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు.. భారీ మెజార్టీ సాధించేందుకు దోహదపడ్డాయి. నవీన్ యాదవ్.. రాజకీయ అరంగేట్రమే ఓ సంచలనం. ఆయన తొలిసారిగా 2009లో ఎంఐఎం పార్టీ నుంచి యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేశారు. ముస్లింల పార్టీగా పేరున్న మజ్లిస్ పార్టీ నుంచి ఒక హిందూ అభ్యర్థిగా బరిలోకి దిగి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, టీడీపీ అభ్యర్థి మురళీ గౌడ్ చేతిలో ఆ ఎన్నికలో ఓటమి పాలయ్యారు. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు నవీన్ యాదవ్. ఈసారి కూడా ఎంఐఎం పార్టీ నుంచే. ఈ ఎన్నికల్లో గెలవకపోయినా.. 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచి రాజకీయ వర్గాలను షాక్‌కు గురిచేశారు. నాటి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాగంటి గోపీనాథ్.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక 2015లో మరోసారి ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేశారు నవీన్ యాదవ్. ఆ ఎన్నికల్లోనూ ఓటమిని చవిచూశారు. ఇలాంటి ఎదురుదెబ్బలతో ఎవరైనా వెనుకడుగు వేస్తారు. 'కానీ, భయపడే కులంలో పుట్టలేదు.. భయపడే తండ్రికి పుట్టలేదు' అని చెప్పే నవీన్ యాదవ్.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ మద్దతు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నుంచి మళ్లీ బరిలోకి దిగారు. ఆ ఎన్నికల్లో 18,817 ఓట్లు సాధించారు. ఆ తర్వాత 2023లో నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాడు ఆయన తీసుకున్న నిర్ణయం ఆయన రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పింది. ఈ ఏడాది జూన్‌లో మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో.. జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం మాజీ మంత్రులు సహా.. మహామహులు పోటీ పడ్డారు. అన్ని అడ్డంకులను తట్టుకొని, జూబ్లీహిల్స్ టికెట్ సాధించడమే నవీన్ యాదవ్ తొలి విజయం. ఇక ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బీఆర్ఎస్ పార్టీ.. రౌడీయిజం అని విమర్శించినా, హైడ్రా బుల్డోజర్లు వస్తాయని భయపెట్టినా, రేవంత్ రెడ్డి పాలనకు రెఫరెండం అని ప్రచారం చేసినా.. నవీన్ యాదవ్ గెలుపును అవేవీ అడ్డుకోలేకపోయాయి. పదేళ్లుగా తను పడ్డ కష్టం ఫలించింది. నియోజకవర్గంపై సాధించిన పట్టు ఉపయోగపడింది. నాలుగు ఓటములు నేర్పిన పాఠాలు నవీన్ యాదవ్‌ను చివరికి విజయ తీరాలకు చేర్చాయి. ఇక సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ చాతుర్యం నవీన్ యాదవ్‌కు బాగా కలిసొచ్చింది. జూబ్లీహిల్స్‌లో పెద్ద సంఖ్యలో ఉన్న ముస్లిం ఓటర్లను ఆకట్టుకునేందుకు అజారుద్దీన్‌కు ఎన్నికలకు కాస్త ముందే మంత్రి పదవి కేటాయించారు. ఎంఐఎంతో సఖ్యత పెంచుకొని.. ఆ పార్టీ నుంచి అభ్యర్థిని నిలబెట్టకుండా చూడటమే కాకుండా.. ఎంఐఎం ఓటు బ్యాంకును కాంగ్రెస్‌కు మళ్లించడంలో సఫలమయ్యారు రేవంత్ రెడ్డి. కృష్ణా నగర్, యూసుఫ్‌గూడ ప్రాంతంలో ఎక్కువగా ఉండే.. సినీ కార్మికులతో మీటింగ్ పెట్టి, వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి.. ఆ ఓట్లను తిప్పుకున్నారు. మైత్రివనం కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి ఓ వర్గం ఓట్లను ఆకర్షించారు. కమ్మ, కాపు వర్గాలతో మీటింగ్‌లు పెట్టించి వారి ఓట్లను తమవైపు తిప్పుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. సానుభూతిని ప్రధాన అస్త్రంగా ఎంచుకోగా.. పీజేఆర్ మృతి సమయంలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరును గుర్తుచేసి.. వారి ప్రచారాన్ని తిప్పికొట్టారు రేవంత్ రెడ్డి.

# ఫ్యాన్సీ నెంబర్ల కోరే వారికి షాక్




**హైదరాబాద్ :** కొత్త వాహనాలకు ఫ్యాన్సీ నంబర్లు కావాలనుకునే వారికి తెలంగాణ సర్కార్ షాక్ ఇచ్చింది. ప్రత్యేక నంబర్ల రిజర్వేషన్ ఫీజులను మూడు రెట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా 9999, 0009, 6666 వంటి నంబర్లకు ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ పెంపుతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అంచనా. కాగా, ఆన్‌లైన్ దరఖాస్తు, వేలం విధానంలో ఎలాంటి మార్పు లేదు. కొత్త వాహనాలు కొనుగోలు చేసి వాటికి ఫ్యాన్సీ నంబర్లను రిజర్వ్ చేసుకోవాలనుకునే వారికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ భారీ షాక్ ఇచ్చింది. ప్రత్యేక నంబర్ల రిజర్వేషన్ రుసుములను ఏకంగా మూడు రెట్లు వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 'మోటారు వెహికిల్స్ రూల్స్–1989'లోని నిబంధన 81కి సవరణ చేస్తూ రవాణా శాఖ శనివారం జీవో 77ను జారీ చేసింది. గతంలో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో.. ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఇందులో ప్రత్యేక నంబర్లకు చెల్లించాల్సిన కొత్త రేట్లను స్పష్టంగా వెల్లడించింది. ఈ పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు. ముఖ్యమైన, అత్యధిక డిమాండ్ ఉన్న ఫ్యాన్సీ నంబర్ల రిజర్వేషన్ ఫీజులు భారీగా పెరిగాయి. 9999 నెంబర్‌కు గతంలో రూ. 50 వేలు ఉండగా.. ఇప్పుడు రూ. 1.50 లక్షలకు పెంచారు. 0009.0001 నెంబర్‌కు గతంలో రూ. 50వేలు ఉండగా.. ప్రస్తుతం రూ. లక్షకు పెంచారు. 6666 నెంబర్‌కు గతంలో రూ. 30 వేలు ఉండగా.. ప్రస్తుతం రూ.లక్షకు పెంచారు.

99, 999, 3333, 4444, 5555, 7777లకు: రూ.50 వేలు

5, 6, 7, 123, 333, 1234, 2727, 3456, 6789, 8888 నంబర్లకు: రూ.40 వేలు

3, 111, 234, 5678, 1818, 1999 నంబర్లకు: రూ.30 వేలు

2, 4, 8, 77, 786, 1233, 4567, 4777 వంటి నంబర్లకు: రూ.20 వేలు

ఇతర నంబర్లకు(కార్లు,, ఇతర వాహనాలు): రూ.6 వేలు

ఇతర నంబర్లకు(బైకులకు): రూ.3 వేలు

ఈ భారీ పెంపుదల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అంచనా. ఫ్యాన్సీ నంబర్ల కోసం డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ధరల పెంపు సరైనదేనని రవాణా శాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేక నంబర్లకు దరఖాస్తు, వేలం విధానంప్రత్యేక నంబర్లను కేటాయించే విధానంలో ఎటువంటి మార్పు లేదు, కానీ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో పారదర్శకంగా జరుగుతుందిని అధికారులు వెల్లడించారు. వాహన యజమానులు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులను తప్పనిసరిగా లిలిలి.బితీజీనిబజూనీతీబి.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని అనే అధికారిక పోర్టల్ ద్వారానే సమర్పించాలి. ఒకే ఫ్యాన్సీ నంబర్ కోసం ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన పక్షంలో, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఆన్‌లైన్ బిడ్డింగ్ (వేలం) నిర్వహిస్తారు. వేలంలో అత్యధిక మొత్తాన్ని చెల్లించడానికి సిద్ధపడిన వారికి ఆ నంబరు కేటాయించబడుతుంది. ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో పాల్గొని, నంబరు గెలవని వారికి వారు చెల్లించిన రిజర్వేషన్ రుసుములో 10 శాతం మినహాయింపు ఉంటుంది. మిగిలిన మొత్తం రీఫండ్ చేయబడుతుంది. ప్రత్యేక నంబరు కేటాయించిన తర్వాత, వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. అనంతరం యజమాని 15 రోజుల్లోగా రిజిస్ట్రేషన్ కోసం వాహనాన్ని రవాణా కార్యాలయంలో చూపించాల్సి ఉంటుంది. నిర్దేశించిన 15 రోజుల గడువులోగా వాహనాన్ని చూపించడంలో విఫలమైతే, ప్రత్యేక నంబరు రిజర్వేషన్ రద్దవుతుందని రవాణా శాఖ స్పష్టం చేసింది. చెల్లించిన ఫీజు తిరిగి చెల్లించబడదు. ఈ కొత్త జీవోతో ఫ్యాన్సీ నంబర్ల కోసం పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయంగా ఆదాయం సమకూరనుంది.

## డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రజాపాలన వారోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

ముగిసిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. డిసెంబర్ 2వ వారంలో గానీ.. 3వ వారంలో గానీ ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన దరిమిలా.. అదే ఉత్సాహంతో లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు వెళ్లాలని ప్రభుత్వం ఫిక్స్ అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ఇప్పటికే జూబ్లీహిల్స్ విజయంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఫుల్ జోష్‌లో ఉన్నారు.. ప్రజాపాలన వారోత్సవాలతో గ్రామ స్థాయి కేడర్‌లో మరింత ఉత్సాహం నింపి స్థానిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని భావిస్తున్నారు.

## సౌదీ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం...

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. ప్రభుత్వ ప్రతినిధి బృందంగా మంత్రి అజారుద్దీన్, మజ్లిస్ ఎమ్మెల్యే, మరియు మైనార్టీ విభాగానికి చెందిన ఒక అధికారి వెంటనే సౌదీ అరేబియాకు వెళ్లాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. మరణించిన వారి కుటుంబ సభ్యుల అభీష్టం మేరకు మృతదేహాలను అక్కడే మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడానికి, ఒక్కో బాధిత కుటుంబం నుంచి ఇద్దరు కుటుంబ సభ్యులను సౌదీ అరేబియాకు తీసుకువెళ్లడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## నెలాఖరులోగా నోటిఫికేషన్

-మొదటిపేజీ తరువాయి

ఈ ఎన్నికలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త స్థానిక నాయకత్వాన్ని అందించి, పార్టీ బేస్ ను మరింత బలోపేతం చేస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అలాగే.. ఎన్నికల తర్వాత కూడా తమ ఆరు గ్యారంటీల అమలుకు స్థానిక సంస్థల ద్వారా మరింత వేగం పుంజుకోవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ స్థానిక ఎన్నికలు తెలంగాణ రాజకీయాలపై, ముఖ్యంగా గ్రామీణ ఓటర్లపై కాంగ్రెస్ పట్టును స్పష్టంగా తెలియజేస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం తర్వాత కాంగ్రెస్ కు ఆత్మవిశ్వాసం పెరిగిపోయింది.. ఈ ఊపులోనే స్థానిక సంస్థలకు వెళ్తే బాగుంటుంది అనేది ప్రభుత్వం భావిస్తోంది.

## మావోయిస్టు పార్టీకి మరో భారీ దెబ్బ

**లొంగుబాటలో ఆజాద్, రమేష్ – కంకణాల రాజిరెడ్డి కూడా ?**

**హైదరాబాద్ :** తెలంగాణలో మావోయిస్టు ఉద్యమానికి మరో భారీ దెబ్బ తగిలే సూచనలు కనిపిసతున్నాయి. నిషేధిత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ? సిపిఐ(మా) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న , డివిజన్ కమిటీ సభ్యుడు అప్పాసి నారాయణ అలియాస్ రమేష్‌తో పాటు వారి క్యాడర్ 20 మంది లొంగిపోతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ సరెండర్ వచ్చే వారం రోజుల్లో జరిగే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ పోలీసులు 'ఆపరేషన్ చెయుత' పేరుతో లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నారు. 2025లో ఇప్పటికే 427 మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో సీనియర్ నేతలు కూడా ఉన్నారని డీజీపీ బి. శివధర్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న భద్రాద్రి కొత్తగూడెం–అల్లూరి సీతారామరాజు జిల్లా మొద్దుల గూడెం గ్రామానికి చెందిన వారు. 1995 నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం–అల్లూరి సీతారామరాజు (బీకేజీ–ఏఎస్ఆర్) డివిజన్ కమిటీ మాజీ కార్యదర్శి. రాష్ట్ర కమిటీ సెక్రటరీ హరిభుషణ్ మరణం తర్వాత లీడర్‌షిప్ పోటీలోఉన్నారు. కానీ బాదే చొక్క రావు అలియాస్ దామోదర్ సెక్రటరీగా ఎదిగారు. అతని తలపై రూ. 20 లక్షల రివార్డు ఉంది. అప్పాసి నారాయణ అలియాస్ రమేష్ పెద్దపల్లి జిల్లా రామగుండం ఎఫ్‌సిఐ ప్రాంతం స్వస్థలం. 1999 నుంచి అజ్ఞాతతంలోఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ టెక్నికల్ టీమ్ హెడ్, జమ్మూ కాశ్మీర్–వెస్ట్ పాకిస్తాన్ (జెఎన్‌డబ్ల్యూపీ) రీస్ట్రక్చరింగ్ బ్లాక్ మాజీ డివిజన్ కమిటీ సభ్యుడు. కరీంనగర్ కమిటీ మెంబర్‌గా ప్రారంభించి, డివిజన్ కమిటీ సభ్యుడిగా ఎదిగాడు. ఇతనిపై ఐదు లక్షల రివార్డు ఉంది. ఈ ఇద్దరూ మధ్యవర్తుల ద్వారా తెలంగాణ పోలీసులతో సంప్రదింపులు ప్రారంభించారు. వారితో పాటు డివిజన్, ఏరియా కమిటీల సభ్యులు 20 మంది సరెండర్ అవుతారని అంటున్నారు. మరో సీనియర్ రాష్ట్ర కమిటీ నేత కూడా లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. పార్టీలో మిగిలిన 64 మంది మావోయిస్టులు కూడా మెయిన్‌స్ట్రీమ్‌లో చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ పెద్దపల్లి ప్రాంతానికి చెందిన మావోయిస్టు కీలక నేత కంకణాల రాజిరెడ్డి సైతం ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కొద్ది నెలలుగా పెద్దపల్లి పోలీసులు ఆయన కుటుంబ సభ్యులతో సంప్రదించి, సరెండర్‌కు ప్రోత్సహిస్తున్నారు. రాజిరెడ్డి పార్టీలో కేంద్ర కమిటీ మెంబర్‌గా గుర్తింపు పొందాడు, రూ. 1 కోటి ఆయన తలకు వెల కట్టారు. సరెండ్ అయితే ప్రజాజీవితంలోకి వస్తానని తనకు పదవి ఇవ్వాలని ఆయన అడుగుతున్నట్లుగా చెబుతున్నారు. తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం బలహీనపడుతోంది. 2025లో ఇప్పటికే 427 మంది లొంగిపోయారు, వీరిలో సీనియర్ నేతలు ఉన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజా జీవితంలోకి రావాలని పిలుపు ఇచ్చారు. పోలీసులు ఈ సరెండర్‌లకు సంబంధించి రిహాబిలిటేషన్ ప్యాకేజీలు అందించనున్నారు.

## ఖైరతాబాద్ పోలింగ్ కు రెడీ

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో ఉప ఎన్నికకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుతో వచ్చిన ఉత్సాహంతో మరో ఉప ఎన్నికతో పార్టీ గ్రాఫ్ ను మరింత పెంచాలన్న యోచనలో ఉన్నారు. ఈరోజు ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ లు పార్టీ పెద్దలను కలసి అనుమతి తీసుకునే అవకాశాలున్నాయి. ప్రధానంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఖైరతాబాద్ ఉప ఎన్నికకు ఆయన సిద్ధమవుతున్నారని సమాచారం. దానం నాగేందర్ పై ఇప్పటికే అనర్హత వేటు కత్తి వేలాడుతుంది. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. మొత్తం పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కు చేరువైనా దానం నాగేందర్ ది మాత్రం ప్రత్యేక కేసుగా చూడాలి. ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా 2024 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. అందుకే ఆయనపై అనర్హత వేటు పడటం ఖాయమని దాదాపు తేలిపోయింది. దీంతో దానం నాగేందర్ కూడా ముందుగానే రాజీనామా చేసి తిరిగి ఉప ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారు. ఖైరతాబాద్ నుంచి... అనుకోకుండా వచ్చిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన విజయం సాధించడంతో ఇక దానం నాగేందర్ కూడా త్వరలోనే రాజీనామా చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. స్పీకర్ అనర్హత వేటు వేయకముందే ముందుగా తన పదవికి రాజీనామా చేయాలని, స్పీకర్ వెంటనే ఆమోదిస్తే మరో ఆరు నెలల్లో ఉప ఎన్నిక జరుగుతుందన్న అంచనాలు వినపడుతున్నాయి. అందుకే పార్టీ ఢిల్లీ నాయకత్వం సూచనలను కూడా పరిగణనలోకి తీసుకున్న తర్వాత దీనిపై క్లారిటీ వచ్చే అవకాశముంది. ఈ ఊపులోనే ఉప ఎన్నికలకు వెళ్లి ఖైరతాబాద్ ను కూడా ఉప ఎన్నికల్లో గెలుచుకుని తమకు తిరుగులేదని నిరూపించుకోవాలన్న భావనలో రేవంత్ రెడ్డి ఉన్నారు. దీంతో తెలంగాణలో మరో ఉప ఎన్నిక ఖాయమనిపిస్తుంది.

## సంపాదకీయం

# టెక్నాలజీ యుగంలో ఉద్యోగ కల్పన సాధ్యమా!

పాలకులు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ప్రయత్నిం చడం మంచిదే కానీ ఉపయోగించే సాంకేతికతో దేశంలో ఏర్పడే సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుంటే మంచిది.నేడు ఏఐ అనే నూతన సాంకేతిక పరిజ్ఞానంతో యువత నిరుద్యోగంలోకి పోయి దేశంలో అశాంతి ఏర్పడే పరిస్థితులు రాకూడదు. ప్రస్తుతం ప్రభుత్వాల దృష్టి అంతా భారీ స్థాయి మెగా ఇండస్ట్రీస్ వైపుకే పోతోంది. పెద్ద పరిశ్రమలకు, అంతర్జాతీయ సంస్థలకు ఒకదాని తర్వాత ఒకటి ప్రోత్సాహకాలు సబ్సిడీలు, భూములు టారిఫ్ రాయితీలు లభిస్తున్నాయి. కానీ సాఫ్ట్‌వేర్ కంపెనీలు లక్షల మంది ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. దీనికి కారణం ఏఐ అనే నూతన సాంకేతిక పరిజ్ఞానం. దీనివల్ల దేశంలో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయి. ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. మానవ మనుగడే భారంగా మారింది.పెట్టుబడిదారీ వ్యవస్థ ఉద్యోగ కల్పనలో ఎంత నిబద్ధత కలిగి ఉన్నదో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని ప్రవేశపెట్టడమే తెలియజేస్తోంది. టెక్నాలజీ అనేది మనిషి శ్రమను తగ్గించడానికి దోహదం చేయాలి. కానీ మనిషికి జీవనాధార అవకాశాలను దూరం చేయడానికి దారి తీయకూడదు. కానీ పెట్టుబడిదారీ వ్యవస్థలో అదే జరుగుతోంది. కొత్త టెక్నాలజీని పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రవేశపెట్టినప్పుడు కార్మికుల ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగానికి దారితీస్తుంది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థలో ఆదాయ అసమానతలు పెరగడం, ఇది కొంతమం ది పెట్టుబడిదారుల చేతుల్లోకి పోవడం అశేష ప్రజానీకం వినియోగ స్థాయి పడిపోవడం డిమాండ్ తగ్గిపోవడం ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి దిగజారిపోతుంది. ఇటీవల కృత్రిమ మేధ వినియోగం వలన 14 వేల ఉద్యోగాలు పోతున్నాయని అమెజాన్ కంపెనీ తెలియజేసింది. ఇలా ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టకుండా ఆదాయాలను పెంపొందించుకునే దిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నాయి. ఇప్పటికే అమెజాన్ నుంచి మైక్రోసాఫ్ట్ కంపెనీ వరకు ఉద్యోగాలు కోల్పోయే వారి సంఖ్య 80000 వరకు ఉంటుందని ఒక అంచనా. ఈ సంవత్సరమే 1.12 లక్షల ఉద్యోగస్తులను 218 కంపెనీలలో తొలగించడం జరిగింది. 2022లో 1.65 లక్షల మందిని 2023లో 2.64 లక్షలు 2024లో 1.53 లక్షల మందిని ప్రపంచవ్యాప్తంగా ఏఐ కారణంగా తొలగించడం జరిగింది. రాబోయే ఐదేళ్లలో 2026-2030 సుమారు లక్ష 30 వేల కోట్లతో దేశంలో మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌ని విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటు చేస్తోంది. ఏఐ అభివృద్ధికి కేంద్రంగా పనిచేయడంతో పాటు విశాఖపట్నం ఒక ప్రధాన కనెక్టివిటీ హబ్‌గా మారబోతోందని మన పాలకులు అంటున్నారు. ఎందుకంటే గూగుల్ విశాఖ సముద్రం అడుగున కేబుల్ మౌలిక సదుపాయాలను అక్కడకు తీసుకువచ్చి వాటిని ప్రపంచవ్యాప్త నెట్వర్క్‌తో అనుసంధానం చేయబోతోంది. అంటే గూగుల్ ఏఐ టెక్నాలజీని తీసుకురావడమే కాకుండా సముద్ర కేబుల్ నెట్వర్క్ కనెక్టివిటీ హబ్ ద్వారా డిజిటల్ మౌలిక సదుపాయాలను కూడా నిర్మిస్తుంది. దీనితో ఆసియా పసిఫిక్ ప్రాంతాలకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడడమే కాకుండా దానితో వచ్చే హై స్పీడ్ ఇంటర్నెట్, ఇతర కంపెనీల డేటా సెంటర్లు విశాఖపట్నం రావడానికి అవకాశం ఏర్పడుతుంది. దీని ద్వారా రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న గూగుల్ కంపెనీ శాఖల్లోని ఉద్యోగాల సంఖ్య 1,82,000 మాత్రమే. రాబోయే రోజుల్లో ఏఐ కారణంగా మనదేశంలో 20 లక్షల సంప్రదాయ ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని, కానీ సరైన అనుకూల వాతావరణాన్ని ముందు నుంచే ఏర్పాటు చేయగలిగితే కొత్తగా 80 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించవచ్చని కేంద్రం భావిస్తోంది. అందుకోసమే మూడో తరగతి నుంచి విద్యను ఏఐతో అనుసంధానం చేసే పనిలో దిగింది. ఏఐ సాంకేతిక పరిజ్ఞానంలో మన దేశం 25 దేశాల కన్నా తక్కువ స్థాయిలో ఉన్నదని %ూజుఔ% సర్వే తెలియజేసింది. 14% భారతీయులకు మాత్రమే ఈ పరిజ్ఞానం గురించి ఇంతో అంతో తెలుసు. ముఖ్యంగా 18-34 వయసు మధ్య ఉన్న వారిలో 19 శాతం మందికి మాత్రమే మన దేశంలో ఏఐ గురించి తెలుసు. ఏఐ పరిజ్ఞానం లేని మనదేశంలో ప్రస్తుతం ఏఐ ప్రవేశపెట్టడం ద్వారా నిరుద్యోగం ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది మన పాలకులు ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ యుగం కోసం పరుగులు తీయాలని తాపత్రయపడుతున్నారు. నేటి ఆర్థిక విధానాలన్నీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో జరిగి ఉత్పత్తులు గణనీయంగా పెరిగినప్పటికీ మానవ శ్రేయస్సు పెంపొందించలేకపోవడం శోచనీయం. అందుకే ఆనాడు గాంధీజీ, భారీ ఉత్పత్తులు కాదు ముఖ్యం.. భారీ సంఖ్యలో ప్రజలు ఉత్పత్తిలో పాల్గొనాలి. తద్వారా ఉపాధి ఆదాయం ఉండి ప్రజలు సౌభాగ్యంతో ఉంటారు. పెట్టుబడిదారీ విధానం చిన్న చిన్న ఉత్పత్తిదారులను నిర్వీర్యం చేసి నిరుద్యోగం పెరిగేటట్టుగా చేస్తుందని, స్వాతంత్రోద్యమం కాలంలోనే అన్నారు. 1920లో బ్రిటిష్ పెట్టుబడిదారులను వ్యతిరేకించిన భారతీయ పెట్టుబడిదారులు తర్వాత వారితో లాలూచీ పడ్డారు. అందుకే స్వదేశీ విదేశీ ఫైనాన్స్ పెట్టుబడిదారుల చారిత్రక నేపథ్యం తెలుసుకోకుండా, వారి స్వలాభాపేక్ష విధానాన్ని అర్థం చేసుకోకుండా మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమో పాలకులు ఆలోచించాలి. తాము ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ప్రజల కోసమా, పెట్టుబడిదారుల కోసమా అనే ప్రశ్న వేసుకోవాలి. రోజురోజుకు ప్రస్తుత పాలకులు గాంధీజీ ఆర్థిక విధానాలకు ఎంత దూరం అవుతున్నారో గమనించాలి.

# జాతీయ జంతువు సంరక్షణ సామాజిక బాధ్యత



జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులులు మనగడను ప్రశ్నార్థకముగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18 వ తేదిన భారత జాతీయ జంతువు గా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరుకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్ద పులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాం తం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువు లుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతోకూడిన దట్టమైన అడవి అయ్యి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మన దేశంలో రాయల్ బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (పాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినదిబీ పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇది ఒకటి. భారతదేశం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో, భారత దేశంలోనే ఉన్నాయి. పూర్వకాలములో పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది అనటంలో ఎటువంటి సందేహము లేదు. పులులను వేటాడటానికి , స్మగ్లింగ్ చేయటానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవిగా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు వున్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు వున్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆదారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయటం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మేడలో వేసుకోవటం రాచరికానికి హోదాగా భావించేవారు. మొఘల్ చక్రవర్తులలో అక్బర్ కు పులుల వేట అంటే చాలా ఇష్టం. పులుల్ని వేటాడటం అనేది రాచరికపు హుందాతనానికి దర్పణంగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. రాజులు, జమీందారులు పూర్వం వేటను వినోదంగా భావించేవారు. గ్రామాల్లోకి వచ్చే పులులను వేటగాళ్ళు కాపుకాసి మట్టుబెట్టేవారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవటం వలన, ఇలాంటి వేటల వలన కారణాలే మయితేనేం నేడు పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. చాల రకాల పులులు ప్రస్తుతం విలుప్తమైపోయాయి. కొన్ని రకాల పులులు విలుప్తమయే ప్రమాదస్థితిలో జీవిస్తున్నాయి. పులి రాజసానికి, ఠీవికి పేరు.దాని కళ్ళలోని స్పురద్రూపం, నడకలో గాంభీర్యం చూస్తేనే వణుకు పుడుతుంది. పులి మన జాతీయ జంతువు. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీదా, మిలటరీ చిహ్నాలు గానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయాదేశాల మస్కట్ లుగా కూడా రూపొందిస్తునారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, వేటగాళ్ళ వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరంలో లెక్కల ప్రకారం 3200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్ద సైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలననే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచ వ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. పులులు అధికంగా జీవిస్తున్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47 అభయారణ్యాలు ఉన్నాయి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. పెద్దపులులు గతంలో దట్టమైన అరణ్యాల్లోనే ఉండేవి. మనుషుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో ఆవాసం కోసం అటవీ శివారు ప్రాంతాలకు అంటే జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి. అడవుల పెంపకం పై దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# సరిహద్దు సైనికుల సేవలు నిరుపమానం



భారత దేశ ప్రజలు అనుక్షణం ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నారంటే కారణం భారత సైనికులు ఇరవై నాలుగు గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, మంచుకొండల మంచును, నిరంతరం కురిసే వర్షాలను లెక్క చేయకుండా దేశ రక్షణలో ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి ఉండడం వల్ల మాత్రమే. కోట్లాది భారతీ యుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచు కొండల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపలా కాస్తూ, కేవలం దేశరక్షణకే పరిమితం కాకుండా వరదలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల రక్షణలోనూ ముందుంటున్న మన సైనికుల రుణాన్ని ఏ విధంగా తీర్చుకోవడం సాధ్యం.. దేశానికి అన్నం పెట్టేది రైతన్న అయితే, దేశాన్ని కాపాడేది సైనికుడు. అందులోనూ త్యాగానికి ప్రతీక సైనికుడు. అందుకే "జై జవాన్, ఆ తరువాత జై కిసాన్" దని అని దేశ మలి ప్రధాని లాల్ బహదూర్ లాంటి పెద్దలు అన్నారు. దేశసేవ కోసం ఎంతో మంది సైనికులు సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్నారు. సైనికులలో మూడు బృందాలుండేవి. మద్రాస్ శాపర్స్, బెంగాల్ శాపర్స్, బాంబే శాపర్స్ ఉండగా 1932 నవంబర్ 18న వీటిని విలీనం చేశారు. అప్పటి నుంచి వీరి అత్యున్నత సేవలు చరిత్రలో భాగమయ్యాయి. అటు యుద్ధ సమయం లోనూ, ఇటు శాంతి సమయాల లోనూ వీరి సేవలు అసమానంగా సాగుతూ వస్తున్నాయి. భారతీయ సైన్యం చరిత్ర కొన్ని వేల సంవత్సరాలకు పైబడిందే. మహాభారత కాలాల్లో కురుక్షేత్ర సంగ్రామంలో లక్షలాది మంది యుద్ధంలో పాల్గొన్నారు. రథాలు, గుర్రాలు, ఏనుగులపై నుంచి యుద్ధం సాగించడమే కాకుండా నేలపై నుంచి కూడా యుద్ధం చేసారు. అప్పట్లో విశ్వశాంతి, ధర్మ పరిరక్షణల కోసం అనేక యుద్ధాలు జరిగాయి. క్రమక్రమంగా రాజ్య విస్తరణ కాంక్షతో, నాగరికత పెరిగే కొద్దీ వాయవ్య దిశగా హిందూకుష్ పర్వతాల ద్వారా చొరబాట్లు పెరిగాయి. ఎన్నో శతాబ్దాల పాటు అక్కడ పర్యవేక్షణ లేదు. ఆ తరువాత చొరబాట్లకు అనేక మార్గాలు ఏర్పడ్డాయి. వీటిని ఎదుర్కొనేందుకు ఆయా ప్రదేశాల రాజ్యాధినేతలు యుద్ధాలు చేయాల్సి వచ్చేది. స్వదేశీ తెగల్లోని సైన్యం ప్రధాన ఆయుధాలు విల్లు, బాణాలు. ఆనాటి యుద్ధ కారణాలు పరిమితంగా ఉండేవి. మనుగడ, చొరబాట్లకు సంబంధించినవే ఎక్కువ. భారతీయ రాజకీయ చరిత్రలో చెపుకోదగ్గ తొలి చొరబాటు క్రీ.పూ.327 లో అలెగ్జాండర్ అధ్వర్యంలో గ్రీకులది.ప్రాచీన భారతీయ సాహిత్యంలో రాజకీయాల్లో యుద్ధాల ప్రస్తావనలు ప్రముఖంగా కనిపిస్తాయి చంద్రగుప్త మౌర్యులు కాలంలోని సైన్యాన్ని ఈ సందర్భముగా ప్రస్తావనార్హం. ఆనాటి సైనిక చరిత్రకు అర్థశాస్త్రం ప్రామాణికం లాంటిది. కళింగ రాజుల కాలంలో యుద్ధభూమిలోకి ఏనుగులు వచ్చాయి. ఇవి 17 వ శతాబ్దిదాకా సాగాయి. మౌర్యుల కాలంలో శాంతి స్థాపన జరిగినది. గుప్తులకాలంలో మన దేశానికి ప్రపంచ గుర్తింపు లభించినది. ఈ విధంగా రాజ్యాల రక్షణ కోసం సైన్యము సైనిక అవసరాలు కలిగాయి. స్వాతంత్ర్యం సాధించుకున్నాక, స్వతంత్ర రాజ్యమైన కాశ్మీర్ మహారాజు ఇటు భారత దేశంలో లేదా అటు పాకిస్తాన్‌లో విలీనానికి అంగీకరించలేదు. ఈ కారణంగా పాకిస్తాన్ కొంతమంది చొరబాటు దారులను కాశ్మీరుకు పంపి ఊళ్ళను ఆక్రమించుకో సాగింది. మరి కొద్దిరోజులను తన సైన్యాన్ని పంపి కాశ్మీరును ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నపుడు మహారాజు భారత ప్రభుత్వాన్ని శరణు కోరి భారత దేశంలో కాశ్మీర్‌ను విలీనం చేయడానికి అంగీకరించి ఒప్పందం చేసాడు. అప్పుడు భారత ప్రభుత్వం జనరల్ తిమ్మయ్య నేతృత్వంలో సైన్యాన్ని పంపి పాకిస్తాన్ సైన్యాన్ని కాశ్మీర్ నుండి వెళ్ళగొట్టే చర్యలుచేపట్టింది. ఆ సమయంలో ఐక్యరాజ్య సమితి రెండు దేశాల మధ్య శాంతి చర్చలు ప్రారంభించి సరిహద్దు రేఖను నిర్ణయించడంతో వివాదానికి తెరపడింది. తర్వాత.. బ్రిటీష్, ఫ్రెంచ్ సైన్యాలు భారత దేశాన్ని విడిచి వెళ్ళినా, పోర్చుగీసు సైన్యం విడిచి వెళ్ళక గోవా, డామన్ డయ్యులను తన ఆధీనంలో ఉంచుకుంది. పోర్చుగీస్ అధికారులు చర్చలకు అంగీకరించక పోవడంతో భారత ప్రభుత్వం ఆపరేషన్ విజయ్ పేరుతో సైన్యాన్ని పంపింది. భారత సైన్యాన్ని తట్టుకోలేక పోర్చుగల్ దేశం భారతదేశంతో సంధికి ఒప్పుకొని అన్ని ప్రాంతాలను విడిచి వెళ్ళేందుకు అంగీకరించింది. చైనాతో 1962లో జరిగిన యుద్ధంలో సైన్యం అంతులేని సాహసాలు ప్రదర్శించారు. కాశ్మీర్ ప్రజలు పాకిస్తాన్ కు మద్దతు ఇస్తారు అన్న అపోహలతో 1965లో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తన సైన్యాన్ని పంపి కాశ్మీర్‌ను కొంత మేరకు ఆక్రమించు కున్నాడు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఈ యుద్ధంలోనే అత్యధికంగా యుద్ధ ట్యాంకులను ఉపయోగించారు. భారత ఆర్మీ హోరాహోరీగా పోరాడి అందుబాటులో ఉన్న యుద్ధం ట్యాంకులన్నీ వినియోగించి పాక్ సైన్యానికి తానేమిటో చూపెట్టింది. భారత్ 128 ట్యాంకులను నష్టపోయింది. 150 పాక్ ట్యాంకులను ధ్వంసం చేసి 152 ట్యాంకులను చేజిక్కించుకొంది. తాష్కెంట్‌లో లాల్ బహదూర్ శాస్త్రి - అయూబ్ ఖాన్‌ల మధ్య జరిగిన సంధితో ఈ యుద్ధం ముగిసింది. 1971లో తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) లో జరిగిన తిరుగు బాటుతో దాదాపు కోటి మంది శరణార్థులు భారత దేశానికి రావడంతో భారత్-పాక్ యుద్ధం మొదలయింది. తూర్పు పాకిస్తాన్‌కు పశ్చిమ పాకిస్తాన్ నుండి విమోచన కల్పించడం భారత్‌కు అన్ని విధాలా శ్రేయస్కరమయింది. తన బలగాలన్నిటినీ పశ్చిమ పాకిస్తాన్ (ప్రస్తుత పాకిస్తాన్) వైపే గురి పెట్టగలిగింది. భారత సైన్యం జనరల్ అరోరా నేతృత్వంలో పాక్ సైన్యాన్ని లాహోర్ వరకు తరిమి కొట్టి 90వేల యుద్ధ ఖైదీలను పట్టుకొంది. పాక్ ఓటమిని అంగీకరించడంతో ఈ యుద్ధం ముగిసింది. 1999లో పాకిస్తాన్ తన సైన్యాన్ని పంపి తీవ్రవాదులతో కలసి ఆ ప్రాంతాలు ఆక్రమించుకుంది. నెమ్మదిగా కీలకమయిన బటాలిక్, ద్రాస్, టైగర్ హిల్‌లను ఆక్రమించు కోవడంతో భారత్ 2లక్షల మంది సైన్యాన్ని సిద్దం చేసింది. కార్గిల్ యుద్ధం జరుగుతున్న ప్రాంతాల కున్న పరిమితులవల్ల 30వేల మంది మాత్రమే పాల్గొన్నారు. సైన్యం అనేక కీలక పర్వతాలలో, చెక్ పోస్టుల వద్ద ఉన్న తీవ్రవాదులను సమర్థవంతంగా ఎదుర్కొని రెండు నెలల్లో అన్నింటినీ స్వాధీనం చేసుకుంది. ఇలా భారత సరిహద్దు లలో సైన్యం అంతులేని ధైర్య సాహసాలు ప్రదర్శిస్తు, సకల త్యాగాలకు సిద్ధపడి, ప్రాణాలను పణంగా పెట్టి అనుక్షణ అప్రమత్తులై దేశ రక్షణ చేస్తున్నారు.

# శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ







ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,నవంబర్17(సూర్యరేఖ)** ఉప్పల్ విజయపురి కాలనీలో లావణ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అలాగే లక్కీడ్రాలో విజేతలు కుట్టు మిషన్లు ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది.ఇందులో ముఖ్యమైనవి,ఉచిత బస్సు ప్రయాణం,మహాలక్ష్మి పథకం కింద రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందించే పథకం మరియు చిన్న వ్యాపారాలు చేసే మహిళా పారిశ్రామికవేత్తలకు వడ్డీలేని రుణాలను అందించే ఉద్యోగిని పథకం వంటివి.అలాగే,మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోందని మహిళలు అన్ని రంగాలో రాణించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లావణ్యఫౌండేషన్ ఫౌండర్ లావణ్య,ఉప్పల్ ఏబ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి,ఉపాధ్యాయులు మాధురి,సంధ్య,విజయపురికాలనీ అధ్యక్షుడు లింగారెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి, రాములు,బొడిగె మల్లేష్,అన్వర్ భాష,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితీ శిఖరం,ప్రజల కవి అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు





నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్,నవంబర్17(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు అందెశ్రీ అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మినగర్ కాలనీలోని శ్రీసాయి విద్యానికేతన్ హైస్కూల్లో దళితరత్న డా.పీ.జీ.సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంస్మరణ సభలో నెమలి అనిల్ కుమార్ పాల్గొని అందెశ్రీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమంలో తన జైన శైలిలో పాటలు రాసి ఉద్యమానికి ఊపిరి పోసిన మహెూన్నతుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆయన మరణం తెలంగాణ సాహిత్య లోకానికి కాకుండా సబ్బండ వర్గాలకు తీరనిలోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కట్ట నాగరాజ్ అనంత రామ్, సిహెచ్. మల్లేష్ సాయిసర్ రంగారెడ్డి టి.నవీన్ గౌడ్,కోయలకొండ రాజేష్ కె.మహేష్,శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి పి.ప్రసాద్ ఎం.రఘు యాదగిరి కె.సాయిగౌడ్ శివ చిన్ని గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకు పెరిగిపోతున్న చలి తీవ్రత..



**నిజాంపేట,నవంబర్17(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్న చలి తీవ్రతకు ప్రజలు చలిమంటలు కాస్తున్నారు.ఈ చలి తీవ్రతకు మంచు ప్రభావం కూడా బాగా వీస్తుంది.ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలోనే చలి తీవ్రత ఎక్కువ విజృంభించడంతో గ్రామాల్లోని ప్రజలు స్వెటర్లను వేసుకుని బయటకు వెళ్లకుండా ఇండ్లలోనే ఉండిపోతున్నారు.ఈ చలి తీవ్రతకు ప్రజలు తగిన జాగ్రత్తలు చేపట్టాలని వైద్యులు సూచిస్తున్నారు. జనవరి వరకు చలి ప్రభావం ఉంటుందన్నారు.

## కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,నవంబర్17 (సూర్యరేఖ)** హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సతీమణి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దంపతులను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.బొంతు రామ్మోహన్ దంపతులు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ బొంతు శ్రీదేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్ భిక్షతోనే ఎంపీ,ఎమ్మెల్సీగా కవిత

### మతిభ్రమించి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదు..

### హరీష్ రావు,పద్మాదేవేందర్ రెడ్డిలపై విమర్శలు చేసే స్థాయినిది కాదు..

### బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్..



**నిజాంపేట,నవంబర్17(సూర్యరేఖ)** మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు,కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,లను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవితకు లేదని మెదక్ బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్, ఘాటుగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ భిక్షతోనే ఎంపీగా ఎమ్మెల్సీగా ఎన్నికై బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం ఎంతవరకు సమంజసం అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని,కెసిఆర్ కూతురు అని నిజామాబాద్ ప్రజలు ఎంపీగా గెలిపించారే కానీ! కెసిఆర్ పేరు లేకుండా పోటీ చేసి గెలుపొందే సత్తా మీకు ఉందని వారు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి కుడి భుజంలా ఉంటున్న హరీష్ రావును,అలాగే పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని నడిపిస్తున్న కేటీఆర్ ను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. అలాగే పార్టీ స్థాపించినప్పటి నుండి జెడ్పిటిసి స్థాయి నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది డిప్యూటీ స్పీకర్ గా సేవలందించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు.ఆమె 3 పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించింది.అలాగే నిజామాబాదులో మీరు ప్రాతినిధ్యం వహించినటువంటి పార్లమెంటు స్థానానికి సంబంధించి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన మీరు మాత్రం భారీ తేడాతో ఓడిపోవడం మీ అవినీతి పనులకు పరాకాష్టకాదా అని ఆయన ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో తిరిగి ప్రెస్ మీట్ లు పెట్టడమే కాకుండా దమ్ము ధైర్యం ఉంటే నిజామాబాద్ లో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నంద్యాల బాల్ రెడ్డి ఉన్నారు.

## కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, నవంబర్17(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ని ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు జయంత్ వాసు దినేష్ ప్రశాంత్ సచిన్ లు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు వెలుగుగుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ..



ఆలయ ఈ.వో. పెద్దిగారి శ్రీకాంత్

**ఉప్పల్,నవంబర్17 (సూర్యరేఖ)** కార్తీక మాసం సందర్భంగా ఉప్పల్ వెలుగుగుట్ట ఆలయం చుట్టూ స్వామి వారి ఊరేగింపు నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు ఆలయ కార్య నిర్వహణాధికారి పెద్దిగారి శ్రీకాంత్ ఆలయ అర్చకులు కొమల్లపల్లి ఫణీశర్మ తెలిపారు. మంగళవారం మాస శివరాత్రి రోజున సాయంత్రం 6.00గంటల నుండి వెలుగుగుట్ట చుట్టూ స్వామి వారి ఊరేగింపు గిరి ప్రదక్షణ ఉంటుందని తెలిపారు. భక్తులు సాంప్రదాయ దుస్తులతో పాదరక్షలు లేకుండా "ఓంనమః శివాయ"భగవన్ నామస్మరణతో చేయాలని సూచించారు.కార్తీక మాసం ఎంతో ప్రీతికరమైన ఈపరమ పవిత్రమైనదని,ఈ కార్తీక మాసమున భక్తుల కొంగు బంగారమైన ఈ వెలుగు గుట్టకు గిరిప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు నెరవేరుతాయని తెలిపారు.భక్తులు ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.భక్తులకు మనవి మీ అపార్ట్మెంట్ వద్దకు స్వామి వార్ల ఊరేగింపు వచ్చినపుడు మంగళ హారతులు పట్టవలసినదిగా కోరారు.అలాగే ప్రసాదములు నివేదించుకోవచ్చునని పేర్కొన్నారు.

## గ్రామాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ ప్రజల మన్నెలను పొందుతున్న లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్




**నిజాంపేట,నవంబర్17(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో రెండవ రోజు ఉచిత హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు సలహాలు అందించి ఉచితంగా మందులను అందించారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ...డాక్టర్ మోహన్ నాయక్ ఉచిత మెగా వైద్య శిబిరాలే కాకుండా చనిపోయిన వారికి ఆర్థిక సహాయం అందిస్తూ నిరుపేద వధువు వివాహాలకు పుస్తెమట్టెలను అందిస్తూ అండగా నిలుస్తున్న ఆయనకు ఆభగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీతిరుమల స్వామి ఆలయ డైరెక్టర్లు బాజారమేష్,బొమ్మెన మల్లేశం, కరోబార్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ లో అర్ధరాత్రి చోరీ..




**నిజాంపేట,నవంబర్17(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీరేణుకా మాత ఫంక్షన్ హాల్లో అర్ధరాత్రి దొంగలు పడ్డారు.తాళం వేసి ఉన్న హాల్లోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి,అక్కడి సౌండ్ బాక్సులతో పాటు సీసీ కెమెరాలను ఎత్తుకెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం.ఫంక్షన్ హాల్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,నవంబర్17 (సూర్యరేఖ)** మండల పరిధిలోని ఖాసింపూర్ గ్రామానికి చెందిన కుంటబాలో,మరణించడం జరిగింది.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, తక్షణ సహాయం కింద స్థానిక నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడి నారాగౌడ్,జీడి చిన్న నారాగౌడ్, ఒజ్జ కనకరాజు,కుంట నర్సింలు, దుబ్బులనర్సింలు రేగుల సత్తి,పల్లె కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బెల్లంపల్లిలో అయ్యప్ప ఆలయంలో ప్రథమ మండల పూజ





**బెల్లంపల్లి,నవంబర్17(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో నేడు ప్రథమ మండల పూజభక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి హెూమం ధ్వజారోహణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణం నిండిపోం యింది. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సాయంత్రం జరిగిన మహా పడిపూజ కోసం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్య లో హాజరై భక్తి పరవశం వ్యక్తం చేశారు. మహిళా భక్తులు దీపాలను వెలిగించి ఆలయాన్ని మరింత భక్తిమయంగా మారుస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కుటుంబరావు గురుస్వాములు కోడి రమేష్,రాయ మల్లు మంగమూర్తి,శ్రీకాంత్ స్వాములు పాల్గొన్నారు.

# చిలుకానగర్ డివిజన్లో రూ.56 లక్షలతో నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్

**సిసి రోడ్డు నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి.. కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,నవంబర్17(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం జిహెచ్ఎంసి అధికారులు బ్యాంక్ కాలనీ,రాఘవేంద్రనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి సుమారు రూ.56 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని,కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని,నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.



ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈ.ఈ.హరిలాల్ డిఈ వినీల్ గౌడ్, ఏ.ఈ.రాధిక,వర్క్ఇన్స్పెక్టర్ కేదార్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్,పల్లె వేణుగౌడ్, బాలకృష్ణగౌడ్,శ్యామ్, బంటి గౌడ్, చిన్న,బ్యాంక్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు గఫూర్, జిఎస్.సందీప్ భూషణ్, వెంకటేశ్వరరావు బాలా గౌడ్,రాఘవేంద్రనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి సభ్యులు రవివర్మ కృష్ణారెడ్డి,వివి ఎస్. కె.భాస్కరరావు, సత్యనారాయణ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను వేదిస్తున్న ఆల్ఫోర్స్ కాలేజీ పై చర్యలు తీసుకోండి

**జగిత్యాల :** అకాడమీ ఫీజ్ చెల్లించనిదే పరీక్ష ఫీజ్ తీసుకో మంటూ ఆల్ఫోర్స్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల ను ఆ కళాశాల పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సేవా దల్ రాష్ట్ర కార్యదర్శి బాగోజీ ముఖేష్ కన్నా జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాల లోని ఆల్ ఫోర్స్ కళాశాల యాజమాన్యం తమ కళాశాల లో చదివే విద్యార్థులను మానసికంగా వేధిస్తోందాన్నారు. మార్చిలో జరుగనున్న ఫైనల్ ఎగ్జామ్స్ ఫీజ్ చెల్లింపు సమయంలో అకాడమీ ఫీజ్ చెల్లిస్తేనే పరీక్ష ఫీజ్ తీసుకొంటామని విద్యార్థులను బయాందోళనకు, మానసిక ఆందోళన కు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఎందరో విద్యార్థులు ఎన్నో వ్యయ ప్రయాసాలకొర్చి అల్ఫోర్స్ కళాశాలల్లో చదువుకొం టున్నారని ఇలాంటి విద్యార్థుల కుటుంబాలు ఇప్పటికిప్పుడు ఎక్కడి నుంచి తెచ్చి అకాడమీ ఫీజ్ లు చెల్లిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.

# చంద్రుపట్ల గ్రామంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోలు





**ఖమ్మంజిల్లా,నవంబర్17(సూర్యరేఖ)**కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో చెన్నూరు డిసిసిబి వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు వినియోగించుకోవాలని, దళారులకు ధాన్యం అమ్మితే ప్రభుత్వం ఇచ్చే బోనస్ కోల్పోతారని ప్రభుత్వం నిర్ణయించిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యం అమ్ముకోవాలని,సొసైటీ అధికారులు సిబ్బంది రైతులకు తెలియజేశారు

# ఓటు చోరీ నిరసనలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్,నవంబర్17 (సూర్యరేఖ)** జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,ల ఆధ్వర్యంలో సోమవారం గాంధీభవన్ లో నిర్వహించున ఓటు చోరీ నిరసన కార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆకార పు అరుణ్ పటేల్ మాట్లాడుతూ...పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీ కార్యక్రమా నికి మద్దతుగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఊట్లచూరిని అడ్డుకోవాల్సిన అవస రం ఎంతైనా ఉందని అన్నారు.నిరసన చేపట్టిన యూత్ కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు.ఓట్ చోరీ నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వాసు సచిన్ జయంత్ ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి వినేష్ పాషా భాను భాస్కర్ నాని శివ అజీమ్ ఇంతియాజ్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు..

**పైతర మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి**



**కొల్చారం,నవంబర్17 (సూర్యరేఖ)** కొల్చారం మండలం పైతర గ్రామ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి నాపై వచ్చిన పుకార్లు నమ్మవద్దు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి మారినట్టు వచ్చిన కొన్ని పుకార్లు సరికావని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పైతర మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేస్తున్నటు వంటి అభివృద్ధి ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు.ఫ్రీబస్ ఫ్రీకరెంట్ వల్ల ఎంతోమంది పేద ప్రజలు సంతోషాలు వ్యక్తం చేస్తున్నారు.నర్సాపూర్ కాంసెన్సీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఏవైనా ప్రజలకు ఇబ్బందులు ఉంటే సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు.నిత్యం ప్రజల్లో ఉంటూ నర్సాపూర్ కాంసెన్సీ ప్రజల మేలుకోరే ఆవుల రాజిరెడ్డికి ఎప్పుడు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ మండలంలో బలపరిచే కార్యక్రమంలో ఎప్పుడు ముందుంటానని మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## షేక్ మహబూబ్ భాషాకు వేము సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అవార్డు..



**రాజేంద్రనగర్,నవంబర్17(సూర్యరేఖ)**ఇటివల ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా చెరుకుపల్లిలో జరిగిన వేము సాహితీ సాంస్కృతిక సేవాసంస్థ రజతోత్సవ వేడుకల్లో రాజేంద్రనగర్ సర్కిల్ భవానీకాలనీకి చెందిన షేక్ మహబూబ్ భాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి అతిథి పురస్కారం అందించారు.ఈ సందర్భంగా షేక్ మహబూబ్ భాషా మాట్లాడుతూ...తనను రజతోత్సవ వేడుకలకు ఆహ్వానించి సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,రచయిత,నటుడు,దర్శకులు,డాక్టర్ వేము వందనం,విశ్రాంత డిజిపి డికే రత్నం,మూడు నంది పురస్కారాల గ్రహీత రచయిత నటుడు కె. సత్యనారాయణ,ఉద్యాన విశ్వవిద్యాలయం డైరెక్టర్ డాక్టర్ ధనుంజయరావు నవమల్లె తీగ పత్రిక సంపాదకులు కలిమీ డాక్టర్ డి.సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడికి స్వాగతం పలికిన నాయకులు శివచరణ్ రెడ్డి,కొండకళ్ల నాగేందర్ రెడ్డి,లు





**రాజేంద్రనగర్, నవంబర్17 (సూర్యరేఖ):** భారతీయ జనతా పార్టీ, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా సోమవారం గాంధీభవన్ లో నిర్వహిస్తున్న మహా నిరసన సభలో పాల్గొనేందుకు హైదరాబాద్ కు విచ్చేసిన జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్ ను రాష్ట్ర అధ్యక్షులు జెక్కిడి శివచరణ్ రెడ్డి ఘనస్వాగతం పలికారు.ఈ మేరకు నగరంలోని రాజీవ్ గాంధీ విమానాశ్రయానికి తరలివెళ్లి రాష్ట్ర అధ్యక్షులు జెక్కిడి శివచరణ్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి,లు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీ ఎన్నికల సంఘాలు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందన్నా రు.ఈ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని అన్నారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు,అసెంబ్లీ అధ్యక్షులు,అసెంబ్లీ కార్యవర్గ కమిటీ సభ్యులు,మండల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

# మామ అనిపిస్తున్న ప్రజావాణి కార్యక్రమం







## ప్రచారం లేని ప్రజావాణి..

**ఖమ్మంజిల్లా,నవంబర్17(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజలకు వివిధ సమస్యల పై పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.కానీ నామమాత్రంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రజావాణిలో పాల్గొన్న కిందిస్థాయి అధికారులు. మండల పరిధిలోని యజ్ఞ నారా యణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఒక నిరుపేద,ఇందిరమ్మ ఇల్లు కోసం అప్లైచేసుకోవటం జరిగింది.మండల పరిధిలోని చెన్నూరు నడ గ్రామంలో వైన్ షాప్ తీసివేయాలని గ్రామములో పాఠశాలకు మరియు దేవాలయంకు సమీపంలో ఉన్నందున వైన్ షాపును తీసేసి ఊరికి చివరన ఏర్పాటు చేసుకోవాలని ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖరకు, మరియు ఎక్సైజ్,ఎస్ఐ కిషన్ సత్తుపల్లి వారికి చెన్నూరు గ్రామ ప్రజలు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొనారు.ప్రతి మండల ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయంలో గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రజావాణి కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం కొన్ని గ్రామపంచాయతీలలో కొంతమందికి తెలియక ఎన్ని సమస్యలు ఉన్నా గ్రామాలలో ప్రజలు అలానే ఉండిపోతున్నారు దీనిపై గ్రామ సెక్రెటరీలు ప్రజావాణి కార్యక్రమం పై గ్రామాలలో ప్రచారం చేయాలని, ఎటువంటి సమస్యనైనా వెంటనే పరిష్కరిస్తారని ప్రజలకు అవగాహన కల్పించాలని వివిధ గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు.

## డాక్టర్ ప్రేమ్ రాజ్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**రాజేంద్రనగర్,నవంబర్17(సూర్యరేఖ)** ఇటీవల కారు ప్రమాదంలో గాయపడిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజు త్వరగా కోలుకొని ప్రజా సేవకు అంకితమై పని చేయాలని బీజేపీ జాతీయ నాయకుడు,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆకాంక్షించారు.ఇటీవల డాక్టర్ ప్రేమ్ రాజ్ కారులో ఆయన సతీమణితో కలిసి వెళ్తుండగా కారు ప్రమాదం చోటుచేసుకుంది.దీంతో ఆయన మెడకు తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.కాగా మెల్లగా కోలుకుంటున్న ఆయనను సోమవారం బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్యం పట్ల ఆరా తీశారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ..ప్రేమ్ రాజ్ ఆరోగ్యం కుదుటపడుతుందని,త్వరలోనే యధావిధిగా ప్రజల్లో తిరుగుతూ సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,డి.యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## పాకో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఘన విజయం..




**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్17(సూర్యరేఖ)**ఇటీవల ఎన్.ఎస్.ఎన్ కరాటే లీగ్ సీజన్ 1-2025,జూనియర్ ఫిమేల్ కుమితే 61కేజీల విభాగంలో గ్రాండ్ ఛాంపియన్ గా పాకో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారిణి సాయిదా షఫీయా సుల్తానా గెలుచుకుంది.ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డబ్ల్యూ.కె.ఎఫ్ ఆసీక్రెడితడే కోచ్,డబ్ల్యూ.కె.ఎఫ్,ఏ.కే.ఎఫ్ జడ్జ్,రిఫరీ కమిషన్ మెంబెర్ కే.ఐ.ఓ షేహాన్ సయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్ మాట్లాడుతూ...తమ అకాడమీ నుండి ఐదుగురు క్రీడాకారులు గోల్డ్ మెడల్స్,నలుగురు సిల్వర్ పతకాలు,ముగ్గురు కాంస్య పతకాలు సాధించారన్నారు.హైదరాబాద్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీల్లో సాయిదా షఫీయా సుల్తానా బంగారు పతకంతో పాటు10 వేల రూపాయల నగదు బహుమానం అందుకుందని తెలిపారు.యువత ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్సె నేర్చుకోవాలని సూచించారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు



గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో మనో వికాస్ విద్యార్థులకు బ్లాంకెట్ లు,పండ్లు పంపిణీ





**మందమర్రి,నవంబర్17(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించి స్థానిక ప్రజల మధ్య మంచి పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకొని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఆధ్యర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు అత్యంత సన్నిహితుడు గుంట శ్రీశైలం ఆధ్యర్యంలో సోమవారం స్థానిక సింగరేణి మనో వికాస్ పాఠశాలలో కేక్ కట్ చేసి మనో వికాస్ విద్యార్థులకు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన బ్లాంకెట్ లు,మంచి పోషకాహారం అందించాలనే ఉద్దేశ్యంతో పలు రకాల పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుంట శ్రీశైలం మాట్లాడుతూ...ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశా భావం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాజకీయంలో వెలుగుతున్న ప్రజా ప్రతినిధిగా ఆయనపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని,గత పదేళ్లుగా ఎటువంటి పదవి లేకున్నా కూడా వేలాది పేద కుటుంబాలకు అన్నా అని వస్తే ఆర్థికంగా,విద్యా పరంగా సహాయం అందిస్తూ ప్రజలతో మమేకమై చేసిన సేవలు స్థానిక యువతను ఆకట్టుకుందని,ఆయన సేవలను గుర్తించిన నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించారని,ఆయన సేవలు జూబ్లీహిల్స్ నియోజక వర్గానికే పరిమితం కాకుండా బీసీ బిడ్డగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన సేవలు అందించాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మంద తిరుమల్ రెడ్డి, ఆకారం రమేష్,అంకం రాజ్ కుమార్,కత్తి రమేష్, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలి..

ఏఐటీయూసీ.



**ఖమ్మంజిల్లా,నవంబర్17(సూర్యరేఖ)** మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికుల వేతనాలు బిల్లులు కోడుగుడ్డు బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ ఎంఈఓ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ.. గత సంవత్సరం నవంబర్ నుంచి ఏజెన్సీ కార్మికులకు చెల్లించాల్సిన వేతనబకాయిలు,బిల్లులు కోడుగుడ్డు బిల్లులు వెంటనే చెల్లించాలని,లేనిచో ఆందోళనలు ఉదృతం చేస్తామని తెలిపారు.బకాయిల భారంతో ఏజెన్సీ కార్మికులు ఇబ్బందులు పడుతూ ఇటు మధ్యాహ్నం భోజనం అటు కుటుంబాల భారంతో ఇబ్బందులు పడుతున్నామని ఈ సమయంలో సంవత్సరం కావస్తున్న బిల్లుబకాయలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు.అప్పోసప్పు తీసుకొచ్చి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు కార్మికులు అందిస్తున్నారని, ఈ సమయంలో సంవత్సరం నుంచి అందించాల్సిన వేతన బిల్లు బకాయిలు అందక ఏమి చేయాలో అర్థం కావట్లేదని వాపోయారు.కార్మికులు సందిగ్ధంలో ఉన్నారు.ఈ సమయంలో ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని తీసుకొచ్చే ఆలోచనను విరమించుకోవాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వేతనాలు 10,000 ఇస్తానన్న హామీని అమలు పరచాలని,ఈ విధంగా ఈ వారంలో రోజుకో నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. తర్వాత పోస్ట్ కార్డు ఉద్యమంతో ముఖ్యమంత్రికి విన్నపాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ నాయకులు దామాల దయాకర్ రావు,జిల్లా మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు పాగా సత్యవతి, కోశాధికారి వెంకటలక్ష్మి అప్పమ్మ,నాగలక్ష్మి,కళావతి, తదితరులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ నివేదితకు అందజేశారు.

# నూతన మున్సిపల్ భవనం,క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ





**రాజేంద్రనగర్,నవంబర్17(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే తన ప్రధాన కర్తవ్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.నియోజకవర్గం ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు సర్వశక్తులా కృషి చేయడం జరుగుతుందని వివరించారు.మణికొండ మున్సిపాలిటీలో ఈ నెల 19వ తేదీన ఐటీ,పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం కానున్న నూతన మున్సిపల్ భవనం,క్రికెట్ స్టేడియం పనుల ఏర్పాట్లను రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ సోమవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులతో కలిసి వేదిక వద్దకు చేరుకుని ప్రారంభం నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనంలో చేపట్టిన తుది పనులను ఫర్నిషింగ్ విద్యుత్,ఇతర మౌలిక వసతులను ఆయన ప్రత్యేకంగా పరిశీలించి,నాణ్యత విషయంలో రాజీ పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన క్రికెట్ స్టేడియం పనులను పరిశీలించి క్రీడాకారులకు అన్ని విధాలా ఉపయోగపడేలా గ్రౌండ్ పిచ్ ప్రేక్షకుల గ్యాలరీ వంటి అంశాలపై సూచనలు చేశారు.ఈ నెల 19వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యే ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రజలకు,ఆహ్వానితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా పార్కింగ్ భద్రత తాగునీరు వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నూతన మున్సిపల్ కార్యాలయం సేవలు అందించాలని,క్రికెట్ స్టేడియం యువతకు గొప్ప వేదికగా మారాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,ఇంజనీరింగ్ అధికారులు,స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్లు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన స్థానిక నాయకత్వానికి పిలుపునిచ్చారు.



# షార్ట్ కట్ మార్గాల ప్రయాణం ప్రమాదం..సరైన మార్గమే సురక్షితం





**"సురక్షితంగా డ్రైవ్ చేయండి-సురక్షితంగా ఉండండి"**

**రాంగ్ రూట్ లో ప్రయాణిస్తున్న25 ద్విచక్ర వాహనాలు సీజ్..**

**సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి**

**మందమర్రి,నవంబర్17(సూర్యరేఖ)** షార్ట్ కట్ మార్గాలలో ప్రయాణం ప్రమాదకరమని, సరైన మార్గంలో ప్రయాణించడం సురక్షితం అని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అన్నారు.రోడ్డు భద్రతకు భంగం కలిగించే వాహనదారులపై మందమర్రి పోలీసులు ఉక్కుపాదం మోపారు.గత నాలుగు రోజులుగా బురదగూడెం,అందుగులపేట జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్న వాహనాలపై సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిబంధనలను ఉల్లంఘించిన 25ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలపై తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మంచిర్యాల ప్రాంతీయ రవాణా అధికారి(ఆర్టీఓ) కార్యాలయానికి నివేదించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... "ప్రజలు తమతో పాటు ఇతరుల భద్రత కోసం తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి' 'అని కోరారు. వాహనదారులు షార్ట్ కట్ మార్గాలలో ముఖ్యంగా జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో ప్రయాణించడం వలన జరిగే తీవ్ర ప్రమాదాలను గుర్తించి,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ,సరైన మార్గంలోనే ప్రయాణం చేయాలని "సురక్షితంగా డ్రైవ్ చేయండి సురక్షితంగా గమ్యం చేరండి, సురక్షితంగా ఉండండి"అనే నినాదంతో రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజలు నిబంధనలు పాటించాలని సూచించారు.

**రాంగ్ రూట్ వాహనదారులకు సిఐ హెచ్చరిక**

ప్రజల భద్రతకు ముప్పు కలిగించే విధంగా రాంగ్ రూట్లో వచ్చే ఏ వాహనాన్ని కూడా ఉపేక్షించేది లేదని, ఇక ముందు కూడా రాంగ్ రూట్లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకుంటామని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ వాహనదారులను హెచ్చరించారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇంద్రారెడ్డి పూల మార్కెట్ బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం





**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్17(సూర్యరేఖ)**గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అనుబంధ ఇంద్రారెడ్డి పూల మార్కెట్ బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది.గుడిమల్కాపూర్ పోలీస్ స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అనుబంధ ఇంద్రారెడ్డి పూల మార్కెట్ ప్రాంగణంలో పూడ్చుకు పోయిన చారిత్రాత్మక బావిని చరిత్రలో నిలిచి ఉండేలా తిరిగి నిర్మించే క్రమంలో బావి నిర్మాణ పనులు జరుగుతున్నాయి.కాగా సోమవారం ఉదయం ఈ బావిలో ఓమృతదేహం తేలియాడడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకొన్న గుడిమల్కాపూర్ పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి పరిశీలించగా మృతుడికి సుమారు 40 సంత్సరాల వయస్సు వాడై ఉంటాడని మృతుడి ఒంటిపై నల్లని టిషర్ట్ తో నల్లటి ప్యాంటు ఉన్నాయని,అతని కుడి చేతిపై హృదయాకారం పచ్చబొట్టుతో పాటు ఏ,ఎల్ అనే ఇంగ్లీష్ అక్షరాలు ఉన్నాయన్నారు. మృతుడి సెల్ ఫోన్ల దొంగ అయి ఉండొచ్చని మృతుడి జేబులో నాలుగు మొబైల్ ఫోన్లు,రెండు జతల ఇయర్ బడ్స్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిమల్కాపూర్ పోలీసు ఇన్స్పెక్టర్ బి.రాజు ఓ ప్రకటనలో తెలిపారు

## సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదం పట్ల దిగ్భ్రాంతి చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యులు..



**నిజాంపేట,నవంబర్17(సూర్యరేఖ)**సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదం పట్ల నిజాంపేట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఒకే కుటుంబంలో 18మంది చనిపోవడం చాలా బాధాకరమన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ జీవితంలో ఎప్పుడూ ఏమీ అయ్యేది తెలియని పరిస్థితిలో మనం బతుకుతున్నామని అందుకని మనుషులకు పగలు ప్రతీకారాలు లేకుండా అందరితో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని అనుభవించాలన్నారు.

## రోడ్డు భద్రత,మొక్కలు నాటు కార్యక్రమంపై అవగాహన సదస్సు



**ఖమ్మం జిల్లా,నవంబర్17(సూర్యరేఖ)** భద్రాద్రి కొత్తగూడెం ఎంవీఐ సంఘం వెంకటపుల్లయ్య వారి తల్లిదండ్రుల 17వ వర్ధంతి సందర్భంగా కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యువ వికాసం ప్రేరణ కార్యక్రమం రోడ్డు భద్రత,మొక్కలు నాటు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ షకీలా భాను అధ్యక్షతన నిర్వహించిన ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా సిహెచ్ వి.శివప్రసాద్,ఎంవిఐ వెంకట పుల్లయ్య,లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిహెచ్ వ.శివప్రసాద్ మాట్లాడుతూ.. విదార్థుల మానసిక స్థితి,ఉపాధ్మాయులు తల్లిదండ్రులపై విద్యార్థుల ప్రవర్తన భవిషత్తులో యువత యొక్క ప్రాధాన్యత సమాజంపై ఎలా ఉంటుంది అనే అంశాలను వివరించారు.ఎం.వి.ఐ వెంకటపుల్లయ్య టీజీవో అధక్షులు మాట్లాడుతూ. రొడ్డు భద్రత మానవాళికి మొక్కలు ఏవిధంగా ఉపయోగపడతాయో, ప్రమాదాలు జరగకుండా ఎలా నివారించాలో పలు అంశాలను విద్యార్థులకు తెలిపారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి సహాయా సహకారాలు అందించాలో క్షతగాత్రులను ఎలాంటి చికిత్స అందించాలి తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలని, చదువు యొక్క ప్రాముఖ్యతను సమాజంలో చదువుకున్న గౌరవాన్ని వివరించారు.విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి,తమ భవిష్యత్తుకు వారే పునాదులు వేసుకోవాలని జీవితంలో ఏది సాధించాలన్న చదివే ముఖ్యమని,బావి భారత పౌరులు మీరే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కిరణ్,వీరబద్రం ప్రసన్న శ్రీరాములు,రాజు కళావతి, రంజిత్ రషాదేవి లయన్స్ క్లబ్ కొత్తగూడెం మిలీనియం అధ్యక్షులు లయన్ బొక్క శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ కల్లూరు అధ్యక్షులు లయన్ నాగేంద్ర బాబు లయన్ లీడర్స్ లయన్ జెబి.మోహన్ లయన్ రాజయ్య గబ్బెట,లయన్ నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 22 ఫిర్యాదులు..



**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్17(సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు.ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమేపరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్ వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరవై రోజులైనా రాణి వరిధాన్యం డబ్బులు...

**మంగలి దుర్గమ్మ**






**కొల్చారం,నవంబర్17 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో వానకాలం పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటివరకు డబ్బులు రాలేదని కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన మంగలి దుర్గమ్మ తెలిపారు.సొసైటీ సిబ్బందిని అడుగుతే రేపు మాపు వస్తాయని తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇంకా మీ అడ్లు పంపించిన రైస్ మిల్ అలాట్మెంట్ కాలేదు.తర్వాత వస్తాయని చెప్పడం ఎంతవరకు సమంజసం అని మంగలి దుర్గమ్మ వాపోయారు. జిల్లా అధికారులు మాత్రం వరి ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని,స్థానిక తాహసిల్దార్లకు సంబంధిత అధికారులకు ఆదేశాలు చేసిన విషయం తెలిసిందే..అక్టోబర్ 28 తారీకు వరి ధాన్యం కొనుగోలు తూకం వేయడం జరిగిందని దుర్గమ్మ తెలిపారు.అధికారుల నిర్లక్ష్యమా,ప్రాథమిక వ్యవసాయ పాలకవర్గ సంఘం సిబ్బంది నిర్లక్ష్యమా అనేది అర్థం కావడం లేదు.ఇప్పటికైనా త్వరలో మా వరి ధాన్యం డబ్బులు ఇప్పించాలని,మంగలి దుర్గమ్మ వాపోయారు. సోమవారం సాయంత్రం "సూర్యరేఖ" ఈ విషయంపై చరవాణి ద్వారా సొసైటీ చైర్మన్ వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేకపోయారు.

## తప్పిన పెను ప్రమాదం..

**గోషామహల్ పరిధిలో కుంగిన ఐదు అంతస్తుల భవనం..**

**పొరుగు ఇళ్ల మీద కూలితే భారీ ప్రాణ నష్టం జరిగేది..**





**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్17 (సూర్యరేఖ)** గోషామహల్ పరిధిలో కుంగిన ఐదు అంతస్తుల భవనం సోమవారం చోటుచేసుకున్న ఘటన స్థానికులను భయాందోళనలకు గురిచేసింది.గోషామహల్ చాక్నవాడిలోని ఒక ఖాళీ స్థలంలో కొత్త భవన నిర్మాణం కోసం పిల్లర్ వేయడానికి గుంతలు తవ్వడం వల్లే ఈ ఘటన జరిగింది.ఐదు అంతస్తుల భవనంకు భారీ పగుళ్లు రావడంతో భవనంలో నివాసం ఉంటున్న వారందరినీ పోలీసులు,జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే ఖాళీ చేయించారు.గుంతలు తీస్తున్న సమయంలో భవనం కూలిపోయి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో ఇదే ప్రాంతంలో నాలా కుంగిన విషయం కూడా వెలుగులోకి వచ్చింది.ఘటన జరిగినా జీహెచ్ఎంసీ అధికారులు సకాలంలో స్పందించలేదని స్థానికులు తీవ్రంగా ఆరోపించారు.

# సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదం

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**



**కామారెడ్డి,నవంబర్17(సూర్యరేఖ)** సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు.ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాంపల్లిలోని హజ్ హౌస్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ మైనారిటీల సంక్షేమ మంత్రి మొహమ్మద్ అజార్ ఉద్దీన్ టీఎంఆర్ ఈఐఎస్ అధ్యక్షుడు ఫహీమ్ ఖురేషి,తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్,టీజీఎంఎఫ్‌సీ చైర్మన్,మైనారిటీ సంక్షేమ కార్యదర్శి బి.షఫియుల్లాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..ఈ భరించలేని క్లిష్ట సమయంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు వివరించారు.తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోందని ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిందన్నారు. సహాయం కోసం కుటుంబాలు,గాడ్ ఎన్ఆర్ఐ హెల్ప్‌లైన్ 7997959754 ను సంప్రదించవచ్చన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించి వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

# ముదిరెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**నారాయణపేటజిల్లాప్రతినిధి,నవంబర్17 (సూర్యరేఖ)** కొడంగల్ నియోజకవర్గం గుండుమల్ గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పైలట్ గ్రామమైన ముదిరెడ్డిపల్లికి మొత్తం 104 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని,అందులో సోమవారం ఆరు ఇంది రమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు.ప్రభుత్వ సహాయంతో లబ్ధిదారులు చాలా చక్కగా ఇండ్లను నిర్మించుకున్నారని చెప్పారు.గ్రామంలో ఇంకా 91 ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవెల్,స్లాబ్ లెవెల్,బేస్ మెంట్ లెవల్ లలో కొనసాగుతున్నాయన్నారు. వాటిని కూడా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు మోటివేట్ చేస్తున్నామని,నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఇదే సరైన సమయం అని,ప్రతి సోమవారం లబ్ధిదారులఖాతాలో డబ్బులు జమ అవుతున్నా యని కలెక్టర్ తెలిపారు.గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలు ప్లాస్టరింగ్,తలుపులు, కిటికీల బిగింపు దశల్లో ఉన్నాయని,వారికి డబ్బులు జమ అవుతున్నాయని,ఏఈ.ఇచ్చిన సమాచారం మేరకు పక్షం రోజులలో మరో 20 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయని ఆమె చెప్పారు.వాటిని లబ్ధిదారులకు అప్పగిస్తమన్నారు. అయితే ఇందిరమ్మఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని,ఈ ఆర్థిక సంవత్సరానికి కొన్ని ఇండ్లను మంజూరు చేశామని,వాటిలో కొంత మంది వివిధ కారణాలతో నిర్మాణాలను ప్రారంభించలేదని,వారి స్థానంలో మిగతా అర్హులైన వారికి కేటాయించడం జరిగిందని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరికొన్ని ఇండ్లు మంజూరు అవుతాయని,దశల వారీగా అర్హులైన వారందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని ఆమె పేర్కొన్నారు. రియల్ స్టేజ్ బేస్ మెంట్ లెవల్ అని, గ్రామం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రసాయి పర్యవేక్షణ చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శుల ద్వారా మీటింగ్ లు ఏర్పాటు చేసి గైడెన్స్ ఇస్తున్నామని,నిజానికి రూ.5లక్షలు రావడం దేశంలో ఎక్కడా లేదని, ఇందిరమ్మ ఇండ్లకు మన రాష్ట్రంలో ప్రభుత్వం ఇస్తుందని,5 లక్షలను సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.అదే విధంగా ఎవరె వరికైతే ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయో వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు,అలాగే శ్రీనిధి బ్యాంకు ద్వారా 50 వేల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు.ఏది ఏమైనా ఎలాంటి సమస్య ఉన్నా నారాయణపేటజిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఇందిరమ్మలబ్ధి దారులందరికీ వాళ్ళ ఇండ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్,హౌసింగ్ పీడీ శంకర్,గుండుమల్ తహాసిల్దార్ ఎంపీడీవో హౌసింగ్ ఏఈ,రెవెన్యూ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలి







**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్17 (సూర్యరేఖ)** ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. సోమవారం గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో నెల నెలాఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని,వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 26మంది గర్భిణీల నమోదుకు గాను ప్రసవాలకు గాను 22 సిజరి న్ లు కాగా వాటిలో 15 ప్రైవేటులో జరిగాయని,4 ఆరోగ్యకేంద్రంలో జరిగాయని వైద్య సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలనీ ఆమె ఆదేశించారు.హెచ్.బి తక్కువ ఉన్న గర్భిణీలకు ఐరన్ మాత్రం అందించాలన్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఆస్పత్రిలోని మోనియా కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని ఆరా తీశారు. టీబీ ముక్త్ అభియాన్ క్యాంపులు నిర్వహిస్తున్నారా? క్యాంపులో ఎన్ని ఓపీలు చూస్తారని,క్యాంపులో మొబైల్ ఎక్స్ రే యంత్రం అందుబాటులో ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో ఏమైనా సమస్య లు ఉంటే చెప్పాలని అడిగిన కలెక్టర్ కు తాగునీటి సమస్య,ఒక ఇన్వెటర్ కావాలని సిబ్బంది కోరారు.న్యూట్రిషన్ డే,ఎన్సిడి స్క్రీనింగ్ గురించి వాకబు చేశారు.ట్యాబ్ లో సరైన వివరాలు నమోదు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.పాఠశాలల్లో బాలబాలికలకు ఐరన్ ఫ్లోరిక్ మాత్రలను ఇవ్వాలన్నారు.గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ ప్రాథమిక పాఠశాల,అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు.అంగన్వాడీ కేంద్రంలో 20మంది పిల్లలకుగాను 14 మంది ఉండటంపై వివరణ కోరారు.అంగన్ వాడీ కేంద్రం అపరి శుభ్రంగా ఉండటం,లైట్లు సరిగ్గా లేకపోవడం గమనించిన కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పదిరోజుల్లో తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.తర్వాత మద్దూరు మండలం దోరెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలుసుకుని ఉపాధ్యాయులు ఏజెన్సీ నిర్వాహకు లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వారంలో గుడ్డు ఎన్నిసార్లు ఇస్తారని విద్యార్థులతో ఆరాతీశారు. ఉదయం అల్పాహారం ఏమేమి ఇస్తున్నారని అ డిగారు.డైట్ రిజిస్టర్ ను పరిశీలించారు.ఎస్ ఏ -1 ఎలా ఉందని,పదవ తరగతిలో విద్యార్థుల సంఖ్య వివరాలు తెలుసుకున్నారు.పది గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## నెన్నెల్ లో కత్తిపోటు నిందితుడు అరెస్ట్..

**రూరల్ సీఐ హనుక్**



**బెల్లంపల్లి,నవంబర్17(సూర్యరేఖ)** నెన్నెల్ ప్రాంతంలో ఆటోకారు ఢీకొనడంతో జరిగిన వాగ్వాదంలో ఆటో డ్రైవరు కోడిప అశోక్ కత్తితో దాడి చేసిన ఘటనపై క్రైమ్ నెంబర్ 166/2025 కింద కేసు నమోదు చేశారు.సాయంత్రం జోగపూర్ వద్ద కారులో ఉన్న ఛీర్ల హరీష్ మీద అశోక్ కత్తితో ఎడమ ఛాతీ,పొట్ట వద్ద పొడవడంతో హరీష్ అక్కడికక్కడే కిందపడిపోయాడు.పెరిగిన ఉద్రిక్తతలో పిర్యాది చీర్ల సురేష్‌ను కూడా పొడవడానికి ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకోవడంతో నిందితుడు పారిపోయాడు.గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు.పోలీసులు గాలింపు చేపట్టి సోమవారం చిత్తాపూర్ పాఠశాల దగ్గర మామిడి తోటలో దాక్కున్న అశోక్‌ను అదుపులోకి తీసుకుని,అతని ఆటోతో పాటు కత్తిని స్వాధీనపర్చారు.ఘటనకు సహకరించిన చిందం అంజి,కోడిపే రాజుపై కూడా అభియోగాలు నమోదు చేశారు.

## ఘనంగా శ్రీ భవాని సంగమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం ఉత్సవాలు



**మాసాయిపేట,నవంబర్18(సూర్యరేఖ)** మాసాయిపేట మండల కేంద్రంలోని శ్రీ భవాని సంగమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో గణపతి హెూమం,శివుడికి రుద్రాభిషేకం,కుంకుమార్చన,గోమాత పూజ నిర్వహించారు.సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అష్ట సహస్ర దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రదోషకాలంలో శివునికి అభిషేకం





**ఖమ్మం జిల్లా,నవంబర్17(సూర్య రేఖ):** కార్తీకమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కాశ్మీర్ మహా పుణ్యక్షేత్రంలో ప్రదోషకాలంలో శివ,నందీశ్వర విగ్రహాలకు పంచమృతాలతో అభిషేకాలు నిర్వహించారు.అనంతరం లక్ష దీపోత్సవ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి నందీశ్వర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్,ఈవో ఎస్వీడి ప్రసాద్,ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ,గ్రామ పెద్దలు కిష్టంశెట్టి కొండలు,పుచ్చకాయల సత్తిరెడ్డి, రిపోర్టర్ రాథోడ్ శ్రీనివాస్,వివిధ గ్రామాల మహిళలు పిల్లలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

## సౌదీ అరేబియా ప్రమాదం భాదిత కుటుంబాల సహాయానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్

**నాంపల్లి,నవంబర్17 (సూర్య రేఖ)** సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో విషాదకరంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు.ఈ కంట్రోల్ రూమ్ ప్రయాణం చేయాల్సిన బంధువులకు పాస్పోర్ట్,వీసా సపోర్టును సులభతరం చేస్తుందని హైదరాబాద్ సిటీ పోలీస్ ఓ ప్రకటనలో తెలిపారు.బాధిత కుటుంబాల అదనంగా అవసరమైన సహాయం కోసం న్యూ ఢిల్లీలోని సౌదీ అరేబియా కాన్సులేట్తో సమన్వయం చేయడానికి ఒక ఇన్స్పెక్టర్ని నియమించారు.సహాయం కోరుకునే కుటుంబాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కంట్రోల్ రూం 040-27852333 నంబర్లో సంప్రదించవచ్చునని తెలిపారు.న్యూ ఢిల్లీలో సహాయం కోసం వారు షేక్ జాకీర్ హుస్సేన్ ఇన్స్పెక్టర్ 8712660381లో సంప్రదించవచ్చునని హైదరాబాద్ సిటీ పోలీస్ తెలిపారు.

# పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న వాహనాలపై కేసులునమోదు

నారాయణపేట పట్టణ ఎస్సై వెంక టేశ్వర్లు

**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్17 (సూర్యరేఖ)**నారాయణపేటజిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టౌన్ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.దామరగిద్ద మండలం కాన్కుర్తి నుండి నారాయణపేట మీదుగా ఉట్కూరులో పత్తి తీయడానికి వెళ్తున్న కూలీలు పరిమితికి మించి ప్రమాదకరంగా,పెద్ద సంఖ్యలో ఒక్కొక వాహనంలో 40నుండి 50 మంది వరకు ప్రయాణిస్తున్న మూడు వాహనాలను పట్టుకునికూలీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ఇలా గూడ్స్ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణించడం చట్టరీత్యా నేరమని,అనుకోకుండా వాహనాలు ప్రమాదానికి గురైతే పోయేది మీ ప్రాణాలేనని,ఇది మీ ప్రాణాలకుపొంచి ఉన్న ప్రమాదమని ప్రతి ఒక్కరు గ్రహించాలని అన్నారు. అనుకోకుండా ఏదైనా ప్రమాదం



జరిగితే ఎవ్వరూ బాధ్యులని,ముఖ్యంగా పెద్దలు మీ పిల్లల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వాహనాలలో తగిన పరిమితిలో ప్రయాణించాలని,అధిక మొత్తంలో కూలీలు ప్రయాణించడం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ బోమని స్పష్టం చేశారు.డ్రైవర్లకు కఠినమైన హెచ్చరికలు జారీ చేసి,రూల్స్‌ను పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేలా వారి ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని,మళ్లీ ఇలాంటి కేసులు పునరావృత్తం అయితే వాహనాలను సీజ్ చేసి ఆర్టిఓకు రాయడం



జరుగుతుందని హెచ్చరించా రు.పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్నా మూడు వాహణాల పై 03 కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు డ్రైవర్లు ప్రయాణని బంధనలు తప్పనిసరిగా పాటించాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిచారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బి2గాయత్రి నారాయణపేట టౌన్ పోలీసులు ఏఎస్ఐ అంజిలయ్య,పిసిలు సంతోష్, నరసింహ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ యాక్ట్ పై విసృత ప్రచారం చేయాలి

**నారాయణపేట జిల్లాప్రతినిధి, నవంబర్17(సూర్య రేఖ)** సీనియర్ సిటిజన్స్ యాక్ట్ పై అధికారులు క్షేత్రస్థాయిలో సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్ అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ లోనీ ప్రజావాణి హాల్ లో అధికారులకు సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ...60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజనులకు కొన్ని హక్కులు ఉన్నాయని,వాటిపై గ్రామస్థాయిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వృద్ధులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే ఆర్డీఓకు ఫిర్యాదు చేయవచ్చని,అలా ఫిర్యాదు



చేసిన మూడు నెలల్లో ఆయా వృద్ధులకు న్యాయం జరుగుతుందని వారు భరోసాఇచ్చారు. దూర ప్రాంతాలకు చెందిన వృద్ధులు జిల్లా కేంద్రానికి వచ్చే అవసరం లేదని ఎల్డర్ లైన్ 14567 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమస్యలను చెప్పినా వారి ఫిర్యాదును పరిగణలోకి తీసుకుంటారన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని వారు ఒకవేళ తల్లిదండ్రి ఆస్తి,భూమి గాని అనుభవిస్తుంటె వారి ఆస్తి.భూమి హక్కులను రద్దు చేసి తిరిగి వృద్ధులైన తల్లిదండ్రుల పేరిట మళ్ళీ రిజిస్ట్రేషన్ చేయించే అధికారం కలెక్టర్ కు ఉంటుందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ యాక్ట్ పై మారుమూల ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. అలాగే మంగళవారం డ్రగ్స్ నిషేధంపై విద్యా ర్థులచే సామూహిక ప్రతిజ్ఞ చేయాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల లోనూ ప్రతిజ్ఞ చేసి ఫోటోలు పంపించాలని డీడబ్ల్యూవో కార్యాలయ ఉద్యోగి సాయి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇండ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి





జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.

**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్17 (సూర్యరేఖ)** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ప్రోత్సహించి వారికి మంజూరైన ఇండ్లను త్వరితగతిన నిర్మించుకు నేలా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం ఆమె నర్వ మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, నర్వ యాస్పరేషన్ బ్లాక్ పై ఆయాశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో నర్వ మండలం జిల్లాలోని మిగతా మండలాల కంటే చివరి స్థానంలో ఉందని అసహనం వ్యక్తం చేశారు. మండలానికి మొత్తం 308 ఇండ్లుమంజూరు కాగా వాటిలో 170 ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు వేశారని,98 బేస్ మెంట్ దశలో,10 స్లాబ్ దశలో,మరో 17గోడల దశలో కొనసాగుతున్నాయని తెలుపుతూ..త్వరితగతిన నిర్మాణాలలో వేగం పెంచేలా పంచాయతీ కార్యదర్శులు మండల ప్రత్యేక అధికారి లబ్ధిదారులను మోటి వేట్ చేయాలని కలెక్టర్ సూచించారు.జులై నెలలో ప్రక్రియ మొదలైనా. నేటికి నర్వ మండల ప్రగతి సాధించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.లబ్ధిదారులకు అవగాహన కల్పించడం ద్వారా నిర్మాణాల్లో వేగం పెరిగే అవకాశం ఉందని చెప్పారు.లబ్ధిదారులకు ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా..మహిళా సంఘాలు,పీఎం ఈజీపీ,శ్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేలా వారికి ప్రోత్సాహం అందించాలన్నారు.

**యాస్పరేషన్ బ్లాక్ కార్యకలాపాలను పర్యవేక్షణ చేయాలి..**

జిల్లాలో యాస్పిరేషన్ బ్లాక్ కింద ఎంపికైన నర్వ మండలంలో నీతి అయోగ్ మార్గదర్శకాల ప్రకారం అన్ని అంశాలలో ప్రగతి అందించేందుకు సంబంధిత అధికారులు ప్రణాళిక ప్రకారం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు.మార్గదర్శకాల ప్రకారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని వారానికోసారిసందర్శించాలని,గర్భిణీలు, బాలింతలకు సరైన న్యూట్రిషన్ పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. శ్యామ్ మ్యామ్ పిల్లల పెరుగుదలపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు.యాస్పి రేషన్ బ్లాక్ నీతి అయోగ్ పరిధిలోని ప్రతి పాఠశాల,అంగన్ వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్ తప్పని సరిగ ఉండాలన్నారు.సేంద్రీయ వ్యవసాయం కోసం రైతులకు 15 లక్షలు మంజూరు అయినట్లు కలెక్టర్ ప్రకటించారు.సమీక్షలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డిఆర్డిఓ మొగులప్ప,డిప్యూ టీడీ అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ,ఎంపీడీవో శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారినీ సిడిపివో ఎంఈవో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత ఎలా అవుతోంది... దేవనపల్లి కవిత అని కదా ఉండాలి



**నాంపల్లి,నవంబర్17 (సూర్యరేఖ) :** హిందూ సంస్కృతి,సంప్రదాయం ప్రకారం పెళ్లి అయిన హిందూ అమ్మాయి ఇంటి పేరు అత్తంటి పేరుతో కలసి మారుతోంది కదా..!మరి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఈమె పుట్టింటి పేరుతో కల్వకుంట్ల కవిత ఎలా అవుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కవిత భాగస్వామి ఇంటి పేరు దేవనపల్లి అయినప్పుడు కవిత పేరు కూడా దేవనపల్లి కవిత అని ఉండాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఫ్లిప్‌కార్ట్‌లో కొనసాగుతున్న ఫిట్‌నెస్ కార్నివల్ సేల్




టెక్నాలజీ మన జీవితంలో అంతర్భాగంగా మారిన ఈ రోజుల్లో, ఆరోగ్యంపై శ్రద్ధ కూడా అదే స్థాయిలో పెరిగింది. మన ఫిట్‌నెస్‌ను, ఆరోగ్యాన్ని ఎప్పటి కప్పుడు ట్రాక్ చేసుకునేందుకు స్మార్ట్‌వాచ్‌లు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. అలాంటి వారి కోసమే ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ 'ఫిట్‌నెస్ కార్నివాల్' పేరుతో ప్రత్యేక సేల్‌ను నిర్వహిస్తోంది. నవంబర్ 14న ప్రారంభమైన ఈ సేల్, నేటితో ముగియనుంది. ఈ సేల్‌లో భాగంగా ఆపిల్, సామ్‌సంగ్, గార్మిన్ వంటి టాప్ బ్రాండ్ల స్మార్ట్‌వాచ్‌లపై కనీవినీ ఎరుగని డిస్కౌంట్లను అందిస్తోంది.ఈ ఆఫర్లకు అదనంగా ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై ప్రత్యేక తగ్గింపులు, 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ సౌకర్యం, పాత డివైజ్‌ల ఎక్స్‌చేంజ్‌పై అదనంగా రూ.300 వరకు డిస్కౌంట్ వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్లడ్ ఆక్సిజన్ మానిటరింగ్, స్లీప్ ట్రాకింగ్, జీపీఎస్ వంటి అధునాతన ఫీచర్లతో వస్తున్న ఈ స్మార్ట్‌వాచ్‌లు మీ ఫిట్‌నెస్ ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయి.

## తాజా ఆంక్షలకు ముందుగా రూ. 26,000 కోట్ల రష్యా చమురు కొనుగోళ్లు




ఈ ఏడాది అక్టోబరులో పాశ్చాత్య దేశాలు తాజా ఆంక్షలు విధించడానికి ముందు.. రష్యా నుంచి భారత్ 2.5 బిలియన్ యూరోల (దాదాపు రూ.26,000 కోట్ల) విలువైన ముడి చమురు కొనుగోలు చేసిందని ఐరోపా పరిశోధనా సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సీఆర్ఈఏ) వెల్లడించింది. అక్టోబరులో రష్యా చమురు సంస్థల నుంచి చమురు అధికంగా కొనుగోలు చేయడంలో చైనా తర్వాత స్థానంలో భారత్ ఉందని పేర్కొంది. రష్యాకు చెందిన అతి పెద్ద ఇంధన ఉత్పత్తి సంస్థలు రాస్‌నెఫ్ట్, లుక్‌ఆయిల్‌పై అమెరికా అక్టోబరు 22న ఆంక్షలు విధించింది. అక్టోబరులో రష్యా 60 మిలియన్ బ్యారెళ్ల ముడిచమురును ఎగుమతి చేయగా.. అందులో రాస్‌నెఫ్ట్, లుక్‌ఆయిల్ సంస్థలే 45 మిలియన్ బ్యారెళ్లను సరఫరా చేశాయి.అమెరికా తాజా ఆంక్షల తరవాత రిలయన్స్, హెచ్‌పీసీఎల్-మిత్తల్ ఎనర్జీ లిమిటెడ్, మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్స్ సంస్థలు చమురు దిగుమతులను తాత్కాలికంగా నిలిపివేశాయి. అక్టోబరులో రష్యా నుంచి మొత్తం 3.1 బిలియన్ యూరోల (దాదాపుగా రూ.32,000 కోట్ల) విలువైన ఇంధన ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుంది. ఇందులో 81% (2.5 బి.యూరోల) ముడి చమురు కాగా, 11% (351 మిలియన్ యూరోల - రూ.3,600 కోట్ల) బొగ్గు, 7% చమురు ఉత్పత్తులు (222 మి.యూరోలు-సుమారు రూ.2,300 కోట్లు) ఉన్నాయి.

## రాజస్థాన్ హెడ్‌కోచ్‌గా మళ్లీ అతడే.. కెప్టెన్సీ ఎవరికి అప్పగిస్తాడో..!

ఐపీఎల్ పద్దెనిమిదో సీజన్‌లో దారుణ ప్రదర్శన.. ఆపై హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ రాజీనామాతో షాక్ తిన్న రాజస్థాన్ రాయల్స్ కొత్త కోచ్‌ను ఖరారు చేసింది. గతంలో మూడు సీజన్లు సేవలందించిన కుమార సంగక్కరకు ప్రధాన కోచ్‌గా నియమించింది. ద్రవిడ్ వైదొలిగినప్పటి నుంచి తదుపరి కోచ్‌గా ఈ శ్రీలంక లెజెండ్ పేరు వినిపించింది. ఊహించినట్టే సోమవారం అతడిని కోచ్‌గా తీసుకుంది రాజస్థాన్. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా.. కోచ్‌గా రెండు బాధ్యతల్ని సంగక్కరకే అప్పగించింది రాజస్థాన్ యాజమాన్యం. రాజస్థాన్‌తో సంగక్కరకు మంచి అనుబంధముంది. 2021లో ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అతడు.. 2024 వరకూ కొనసాగాడు. సంగక్కర నేతృత్వంలో మెరుగైన ప్రదర్శన చేసిన రాజస్థాన్ 2022 ఫైనల్ ఆడింది. ఆ తర్వాత పదిహేడో సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరింది. దాంతో.. మళ్లీ అతడినే కోచ్‌గా నియమించాలని రాజస్థాన్ యాజమాన్యం భావించింది. ఇదే విషయాన్ని రాజస్థాన్ యజమాని మనోజ్ బడలే ఫ్రాంచైజీ ఎక్స్ పోస్ట్‌లో తెలిపాడు. 'పద్దెనిమిదో సీజన్లో రాజస్థాన్ పేలవ ప్రదర్శన దృష్ట్యా.. జట్టును గాడీలో పెట్టగల కోచ్ అవసరం. స్క్వాడ్ గురించి అవగాహన ఉన్న సంగక్కరనే కోచ్‌గా తీసుకోవాలనుకున్నాం. నాయకత్వ లక్షణాలే కాదు రాజస్థాన్ ఫ్రాంచైజీ సంస్కృతి గురించి బాగా తెలిసిన అతడే జట్టును మునపటిలా నడిపించగలడు. నాయకుడిగా అతడిపై మాకు సంపూర్ణ మద్దతు ఉంది. అతడి ప్రశాంతత, అతడికి ఉన్న స్పష్టత, క్రికెట్ పరిజ్ఞానం రాజస్థాన్‌ను ఎంతో ఉపయోగపడుతాయి' అని రాజస్థాన్ యజమాని మనోజ్ బడలే వెల్లడించాడు.

## ప్రజాసేవే మా లక్ష్యం

ప్రజావాణిలో ప్రజలతో నేరుగా సంభాషించిన జిల్లా ఎస్పీ
పోలీసుల స్పందనతో ప్రజావాణిలో సమస్యలకు పరిష్కారం :
సోమవారం ప్రజావాణిలో 10ఫిర్యాదుల స్వీకరణ



**వనపర్తి :** ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 10మంది పిర్యాదు దారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదుల్లో 01 – భూతగాదాల ఫిర్యాదులు06 భార్యభర్తల పిర్యాదులు03 – పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

## ప్రజావాణి కి 288 దరఖాస్తులు
## కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 288 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థంచేయూత అనాథాశ్రమానికి.రూ .6 లక్షల విలువగల వాహన వితరణ చేసిన ఎమ్మెల్యే.



**వనపర్తి :** ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసిన అన్నదాశ్రమ నిర్వాహకులు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. చిట్యాల చేయూత అనాథాశ్రమానికి తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు సాయి రెడ్డి, వెంకటమ్మ జ్ఞాపకార్థం రూ 6 లక్షల విలువ గల వాహనాన్ని అందించారు. కన్నతల్లిదండ్రులను సరిగా చూసుకొని ఈరోజుల్లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆశ్రమానికి వాహనాన్ని అందించి ఎమ్మెల్యే తన గొప్ప మనసును చాటుకున్నారని చేయూత అనాథాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి వాపోయారు.చేయూత అనాథాశ్రమం నుంచి గ్రామాలలోని అనాథ వృద్ధులకు భోజనాన్ని అందించేందుకు ఈ వాహనాన్ని ఉపయోగించినట్లు నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారుమానవత్వం గల ఇలాంటి గొప్ప నాయకులు కలకాలం ప్రజాసేవలోనే ఉండాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత మార్చ్ ను పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘనంగా నివాళులర్పించిన-భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు...



**జగిత్యాల :** కొత్త బస్టాండ్ లో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి భారత సురక్ష సమితి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు మనము సమైక్య భారతదేశాన్ని చూడగలుగుతున్నామని దేశంలోని 562 స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసి ఇండియన్ బిస్మార్క్ గా పిలువబడినాడని స్వతంత్రానం తరము భారతదేశానికి తొలి ఉప ప్రధానిగా హోం మంత్రిగా సేవలందించాడని నిజాం నిరంకుశ పరిపాలన నుండి సైనిక చర్య ద్వారా తెలంగాణకు విముక్తి కల్పించి మనకు స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, సురక్ష సమితి ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, కార్యదర్శి సింగం గంగాధర్, బాసెట్టి ప్రభాకర్, కొత్తకొండ బాలన్న ,నరేందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్స్ యాక్టుపైన విజ్ఞాన సదస్సు









**నారాయణపేట జిల్లాప్రతినిధి, నవంబర్17 (సూర్యరేఖ)** నారాయణపేటజిల్లా న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ నారాయణపేట బి.సాయిమనోజ్ ఆధ్వర్యంలో సోమవారం అంబెడ్కర్ భవన్ లో మైంటెనెన్సు వెల్ఫేర్ అఫ్ప్యా పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ అక్ట్ పైన విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ నారాయణపేట బి.సాయిమనోజ్ మాట్లాడుతూ...వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ సీనియర్ సిటిజన్స్ తమహక్కులను తెలుసుకోవాలని,అవసర మైనప్పుడు సహాయం తీసుకోవడం పెద్దలు ఇంట్లో ఉన్న చిన్నవాళ్లకి గౌరవంగా ఎలా జీవించాలో తెలియచేయలీ అన్నారు.కుటుంబబాధ్యత గౌరవం సంరక్షణ యొక్కప్రాముఖ్య తను న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు ఉన్నాయని అన్నారు.వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేసి,ప్రత్యేక ఆసుపత్రి సౌకర్యాలు వృద్ధాప్య సంరక్షణతో వైద్య సహాయం అందించాలి. తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం,2007 అనేది భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ 1 ద్వారా ప్రారంభించబడిన ఒక చట్టం ఇదితల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమం కోసం మరింత ప్రభావవంతమైన ఏర్పాటును అందిస్తుంది. ఓల్డ్ హెూమ్ గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాల పై అవగాహన న్యాయ పరమైన రక్షణ చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి,న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే.లక్ష్మి పతిగౌడ్,శరణప్ప (డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సంఘం సెక్రటరీ) డి.నర్సిములు (డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవ ర్మెంట్ అఫ్ విమెన్ కోఆర్డినేటర్) బి.కృష్ణయ్యగౌడ్ (ఏ.స్.ఐ) పీ.ఎల్.విస్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అభివృద్ధిపై.. అధికారులతో అవగాహన సదస్సు





**కొల్చారం,నవంబర్17(సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా తీర్చిదిద్దాలని ఐసిడిఎస్ మెదక్ ప్రాజెక్టు సిడిపిఓ వెంకటరమణమ్మ అన్నారు.మెదక్ జిల్లాలోని కొల్చారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం డబ్ల్యూడిసిడబ్ల్యూ (మహిళాఅభివృద్ధి,శిశు సంక్షేమశాఖ)ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన,పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ శ్రీనివాసాచారి హాజరై మాట్లాడుతూ...విద్యతో ఎంతో ఉన్నతంగా రాణించవచ్చని తల్లిదండ్రులకు తెలియపరచాలన్నారు.బాల్య వివాహాలు జరిపిన ట్లైతే చట్టప్రకారం శిక్షార్హులవుతారని తెలియ పరచడం ద్వారా బాల్యవివాహాలు అరికట్టవచ్చు అన్నారు.మెదక్ సిడిపిఓ వెంకటరమణమ్మ మాట్లా డుతూ...బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా,పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు.జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు.పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు.కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు బిఎల్ఓల వద్ద ఉండాలన్నారు.కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు.ఏం చదువుతున్నారు,ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. ఈ సందర్భంగా డబ్ల్యూడిసిడబ్ల్యూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా,ఎంపీఓ కృష్ణవేణి ఎంఈఓ సత్యనారాయణరాజు ఏపీఎం లక్ష్మీనారాయణ ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ,చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ గంగాధర్ విజన్ ఎన్జీవో కోఆర్డినేటర్ రాజు శైలజ అంగన్వాడి పంచాయతీ కార్యదర్శులు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# బసవ పున్నయ్యపై చర్యలు చేపట్టాలి

సిపిఎం నాయకులకు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర హడహాక్ కమిటీ సభ్యుల విజ్ఞప్తి



**హైదరాబాద్,నవంబర్17 (సూర్యరేఖ)**స్వంత నియంత్రుత్వ పోకడలతో బసవ పున్నయ్య పెడదో రనితో చెలామని పెరిగిపోయిందని విచారణ చేపట్టి ఆయనపై చర్యలు చేపట్టాలని టిడబ్ల్యూజేఎస్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) కమిటీ సభ్యులు కోరారు.ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,పొలిట్ బ్యూరో నాయకుడు తమ్మినేని వీరభద్రం,పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు కిల్లె గోపాల్ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఏ. రాములు లను టిడబ్ల్యూజేఎస్ రాష్ట్ర హడహాక్ కమిటీ కోకన్వినర్ డా.బండి విజయ్ కుమార్, ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్,జిల్లా కమిటీ నాయకులు విష్ణులు ఆదివారం మహబూబ్ నగర్ జిల్లాలో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి హాజరై ఇటీవల రాష్ట ఫెడరేషన్ లో జరిగిన విషయాల పరిణామాలపై సిపిఎం నాయకులకు పూర్తిగా బండి విజయ్ కుమార్ వివరించారు.బసవ పున్నయ్య వల్ల అనేక విచ్చిన్న పరిస్థితులు నెలకొన్నాయని వివరించి ఆయనపై తగిన విదంగా విచారణ జరపాలని కోరారు. తక్షణమే బసవ పున్నయ్య వ్యవహార శైలిని అనేకసార్లు మార్చుకోవాలని తెలిపిన మారలేదని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. నన్నెవరూ ఏమి చేయలేరు నేనే బాస్ అనే పోకడ పెరిగిందని, తను స్వార్థం పెరిగి అనేక అక్రమాలు సంఘంలో జరిగాయాని గుర్తు చేసి వివరించారు.పార్టీ రాష్ట్ర స్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ నాయకులు కోరారు.ఈ సందర్భంగా సిపిఎం నేతలు మాట్లాడతూ... ఇలాంటి పరిణామాలను కచ్చితంగా పార్టీలో చర్చించి తగిన విదంగా నిర్ణయాలు తీసుకుం టామని తెలిపారు. సిపిఎం నాయకులను కలిసిన వారిలో పలువురు జర్నలిస్ట్,లు పాల్గొన్నారు.




## భీమ్లానాయక్ భామతో బాలకృష్ణ స్టెప్పులు..

# అఖండ 2 నుంచి జాజికాయ సాంగ్ ఆన్ ది వే

టాలీవుడ్ హిట్ కాంబినేషన్స్‌లో టాప్‌లో ఉంటారు బాలకృష్ణ బోయపాటి శీను ఈ ఇద్దరి కలయికలో వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ అఖండ 2 తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఎస్ థమన్ అండ్ బాలయ్య టీం మ్యూజికల్ ప్రమోషన్స్ షురూ చేసింది. తాజాగా మేకర్స్ అఖండ 2 సెకండ్ సింగిల్ జాజికాయ జాజికాయను నవంబర్ 18న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో సాయంత్రం 5 గంటల నుంచి సాంగ్ లాంచ్ ఈవెంట్ జరుగనుంది. ఈ పాటలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తామీనన్ బాలకృష్ణతో కలిసి డ్యాన్స్ చేయనుంది. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోయేలా కలర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు సాంగ్ లుక్ పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఇక సీక్వెల్‌లో ఫస్ట్ పార్టుకు మించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు థమన్ షేర్ చేసిన అప్‌డేట్స్ చెబుతున్నాయి. అఖండ 2ను 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# ఘట్టమనేని వారసుడి ఫస్ట్ సినిమా.. హీరోయిన్‌ను ప్రకటించిన మేకర్స్




ఘట్టమనేని వారసుడు జయకృష్ణ ( ఘట్టమనేని రమేశ్‌బాబు తనయుడు)కు జోడీగా బాలీవుడ్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రాషా టాండానీ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'ఆర్ఎక్స్ 100, మంగళవారం' చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి ఈ ప్రాజెక్ట్ గురించి కొద్దిరోజుల క్రితమే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా హీరోయిన్ పోస్టర్‌ను ఆయన షేర్ చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్‌తో అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. బాలీవుడ్‌లో అజయ్ దేవగన్ చిత్రం 'అజాద్'లో ఓ కీలకపాత్రలో నటించి, మెప్పించిన రాషా టాండన్ ఇప్పుడు టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుంది. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది. ఎమోషనల్ లవ్ స్టోరీతో అజయ్ భూపతి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. జయకృష్ణ, రషా టాండన్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందో చూడాలంటే కొంత కాలం ఆగాల్సిందే.

## ఆకట్టుకునేలా 'దండోరా' టీజర్



రీసెంట్ టైంలో తెలంగాణ బ్యాక్ డ్రాప్ స్టోరీతో చాలా సినిమాలు వస్తున్నాయి. అలాంటి మరో మూవీ 'దండోరా'. శివాజీ, బిందుమాధవి, నవదీప్, రవికృష్ణ, నందు తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం.. డిసెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఇప్పటినుంచే ప్రమోషన్ మొదలుపెట్టేశారు. అడివి శేష్ చేతుల మీదుగా ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. తెలంగాణలోని ఓ పల్లెలో ఒకరు చనిపోతారు. తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. గతంలో ఇలానే చావు చుట్టూ జరిగే కథతో 'బలగం' తీశారు. అది ఓవైపు కామెడీగా సాగుతూనే చివరలో ఎమోషనల్ చేసింది. 'దండోరా' మాత్రం సీరియస్ డ్రామాలా అనిపిస్తుంది. అలానే ఇందులో ప్రేమకథ, వేశ్య స్టోరీ, సర్పంచ్ స్టోరీ లాంటి ఉపకథలు కూడా కనిపించాయి.



# ఇక ఊరుకునేది లేదు..

స్టార్ కిడ్ మంచు లక్ష్మి చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ ఇండస్ట్రీకి చెందిన వారందరితో పరిచయాలున్నాయి. ప్రగ్యా జైస్వాల్, రకుల్ ప్రీత్‌సింగ్ వంటి హీరోయిన్లతో పాటు మరికొందరు ఈమెకు క్లోజ్ ఫ్రెండ్స్ అన్న విషయం తెలిసిందే. నిత్యం వెకేషన్లకు వెళ్తూ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. అవి కాస్త సోషల్ మీడియాలో అతి తక్కువ సమయంలోనే వైరల్ అవుతుంటాయి. కానీ గత కొద్ది కాలంగా ఈ ముగ్గురు ఎవరి లైఫ్‌లో వాళ్లు ఫుల్ బిజీగా ఉండటం వల్ల ట్రిప్పులకు వెళ్లడం లేదు. ఇటీవల ఒకేచోట కనిపించిన దాఖలాలు కూడా లేవు. దీంతో వీరి మధ్య గొడవలు వచ్చినట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా మంచు లక్ష్మి రకుల్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాల్సిన సమయం వచ్చిందని చెప్పింది. "మా ఇద్దరి జీవితాల్లోనూ చాలా మార్పు వచ్చింది. నేను ముంబైకి మకాం మార్చాను. రకుల్ పెళ్లి చేసుకుని ఎంజాయ్ చేస్తోంది. మా ఇద్దరి జీవితాల్లో మార్పు సహజం. నాకంటే రకుల్ పూర్తిగా మారిపోయింది. చిన్న ప్లాన్‌ను అయినా తన భర్తకు చెప్తుంది. నేను జాకీని అడిగి చెప్తా అంటుంది. ఎప్పుడూ ఏం అడిగినా పదే పదే ఆమె భర్తకు చెప్పాలని చెప్తుంది. ఇది కొత్తగా పెళ్ళైన వారిలో కనిపించే విషయం కాబట్టి మరో ఏడాది పాటు ఓపికపడతాను. ఆ తర్వాత ఖచ్చితంగా స్ట్రాంగ్‌గానే దండిస్తా. వార్నింగ్ కూడా ఇస్తాను" అని సరదాగా చెప్పింది.



## శివ వైబ్స్ రీక్రియేట్ చేస్తున్న నాగార్జున.. ఇంతకీ ఏం ప్లాన్ చేస్తున్నాడేంటి?

అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. '1989 నాటి కాలం నుండి 2025 వరకు%ా% అతడి తేజస్సు సున్నితంగా గాలిలా ప్రయాణిస్తుంది అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున. ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,